ASBA has to be availed by all the investors except anchor investors. UPI may be availed by (i) Retail Individual Investors in the Retail Portion; (ii) Non-Institutional Investors with an application size of up to ₹ 500,000 in the Non-Institutional Portion. For details on the ASBA and UPI process, please refer to the details given in ASBA form and abridged prospectus and also please refer to the section *"Offer Procedure"* on page 581 of the RHP. The process is also available on the website of Association of Investment Bankers of India ("**AIBI**") and Stock Exchanges and in the General Information Document. ASBA bid-cum-application forms can be downloaded from the websites of the Stock Exchanges and can be obtained from the list of banks that is displayed on the website of SEBI at www.sebi.gov.in/sebiweb/other/OtherAction.do?doRecognisedFpi=yes&intmId=35 and https://www.sebi.gov.in/sebiweb/other/OtherAction.do?doRecognisedFpi= yes&intmId=43, respectively as updated from time to time. For the list of UPI apps and banks live on IPO, please refer to the link: www.sebi.gov.in. UPI Bidders Bidding using the UPI mechanism may apply through the SCSBs and mobile applications whose names appear on the website of SEBI, as updated from time to time. ICICI Bank Limited and Axis Bank Limited have been appointed as Sponsor Banks for the Offer, in accordance with the requirements of the SEBI Circular dated November 1, 2018 as amended. For Offer related queries, please contact the BRLMs on their respective email IDs as mentioned below. For UPI related queries, investors can contact NPCI at the toll free number: 18001201740 and mail Id: ipo.upi@npci.org.in.

*Continued on next page...*

*...continued from previous page.*

**An indicative timetable in respect of the Offer is set out below:**
**Submission of Bids (other than Bids from Anchor Investors):**

| Bid/Offer Period (except the Bid/Offer Closing Date) | |
|---|---|
| Submission and Revision in Bids | Only between 10.00 a.m. and 5.00 p.m. IST |
| **Bid/Offer Closing Date*** | |
| Submission of Electronic Applications (Online ASBA through 3-in-1 accounts) – For RIBs and Eligible Employees Bidding in the Employee Reservation Portion, other than QIBs and Non-Institutional Investors | Only between 10.00 a.m. and up to 5.00 p.m. IST |
| Submission of Electronic Applications (Bank ASBA through Online channels like Internet Banking, Mobile Banking and Syndicate UPI ASBA applications) | Only between 10.00 a.m. and up to 4.00 p.m. IST |
| Submission of Electronic Applications (Syndicate Non-Retail, Non-Individual Applications) | Only between 10.00 a.m. and up to 3.00 p.m. IST |
| Submission of Physical Applications (Bank ASBA) | Only between 10.00 a.m. and up to 1.00 p.m. IST |
| Submission of Physical Applications (Syndicate Non-Retail, Non-Individual Applications of QIBs and Non-Institutional Investors | Only between 10.00 a.m. and up to 12.00 p.m. IST |
| **Modification/ Revision/cancellation of Bids** | |
| Upward Revision of Bids by QIBs and Non-Institutional Investors categories# | Only between 10.00 a.m. on the Bid/Offer Opening Date and up to 4.00 p.m. IST on Bid/Offer Closing Date |
| Upward or downward Revision of Bids or cancellation of Bids by RIBs and Eligible Employees Bidding in the Employee Reservation Portion | Only between 10.00 a.m. on the Bid/Offer Opening Date and up to 5.00 p.m. IST on Bid/Offer Closing Date |

**UPI mandate end time and date shall be at 5:00 pm on the Bid/Offer Closing Date.*
*#QIBs and Non-Institutional Investors can neither revise their bids downwards nor cancel/ withdraw their Bids.*

**Bid / Offer Period**

| EVENT | INDICATIVE DATE |
|---|---|
| Bid/Offer Opens on* | Wednesday, 10 December, 2025 |
| Bid/Offer Closes on**# | Friday, 12 December, 2025 |
| Finalisation of Basis of Allotment with the Designated Stock Exchange | On or about Monday, 15 December, 2025 |
| Initiation of refunds (if any, for Anchor Investors)/unblocking of funds from ASBA Account* | On or about Tuesday, 16 December, 2025 |
| Credit of Equity Shares to depository accounts | On or about Tuesday, 16 December, 2025 |
| Commencement of trading of the Equity Shares on the Stock Exchanges | On or about Wednesday, 17 December, 2025 |

* *Our Company and Selling Shareholders in consultation with the BRLMs, may consider participation by Anchor Investors. The Anchor Investor Bid/ Offer Date shall be one Working Day prior to the Bid/Offer Opening Date in accordance with the SEBI ICDR Regulations.*
** *Our Company, in consultation with the BRLMs, may consider closing the Bid/Offer Period for QIBs, one Working Day prior to the Bid/Offer Closing Date in accordance with the SEBI ICDR Regulations.*
\# *UPI mandate end time and date shall be at 5:00 pm on the Bid/Offer Closing Date.*

**THE EQUITY SHARES OF OUR COMPANY WILL GET LISTED ON MAIN BOARD PLATFORM OF BSE AND NSE**

In case of any revision in the Price Band, the Bid/ Offer Period shall be extended for at least three additional Working Days after such revision of the Price Band, subject to the total Bid/ Offer Period not exceeding 10 Working Days. In cases of force majeure, banking strike or similar unforeseen circumstances, our Company may, for reasons to be recorded in writing, extend the Bid/ Offer Period for a minimum of one Working Day, subject to the Bid/ Offer Period not exceeding 10 Working Days. Any revision in the Price Band, and the revised Bid/ Offer Period, if applicable, shall be widely disseminated by notification to the Stock Exchanges, by issuing a public notice and also by indicating the change on the websites of the BRLMs and at the terminals of the Members of the Syndicate and by intimation to Designated Intermediaries and Sponsor Bank(s), as applicable.

The Offer is being made in terms of Rule 19(2)(b) of the Securities Contracts (Regulation) Rules, 1957, as amended **("SCRR")**, read with Regulation 31 of the SEBI ICDR Regulations. The Offer is being made through the Book Building Process in compliance with Regulation 6(1) of the SEBI ICDR Regulations, wherein not more than 50% of the Net Offer shall be available for allocation on a proportionate basis to QIBs (the **"QIB Portion"**), provided that our Company, in consultation with the BRLMs, may allocate up to 60% of the QIB Portion to Anchor Investors and the basis of such allocation will be on a discretionary basis by our Company, in consultation with the BRLMs, in accordance with the SEBI ICDR Regulations (the **"Anchor Investor Portion"**), of which one-third shall be reserved for domestic Mutual Funds, subject to valid Bids being received from the domestic Mutual Funds at or above the price at which allocation is made to Anchor Investors (**"Anchor Investor Allocation Price"**). However, effective December 1, 2025, in accordance with the Securities and Exchange Board of India (Issue of Capital and Disclosure Requirements) (Third Amendment) Regulations, 2025, of the Anchor Investor Portion, (i) 33.33%shall be available for allocation to domestic Mutual Funds, and (ii) 6.67% for life insurance companies and pension funds, subject to valid Bids being received from domestic Mutual Funds, life insurance companies and pension funds at or above the Anchor Investor Allocation Price. In the event of under-subscription in (ii) above, the allocation may be made to domestic Mutual Funds. In the event of under-subscription or non-allocation in the Anchor Investor Portion, the balance Equity Shares shall be added to the remaining QIB Portion (other than Anchor Investor Portion) (**"Net QIB Portion"**). Further, 5% of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis only to Mutual Funds, subject to valid Bids being received at or above the Offer Price, and the remainder of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to all QIBs (other than Anchor Investors), including Mutual Funds, subject to valid Bids being received at or above the Offer Price. Further, not less than 15% of the Net Offer shall be available for allocation to NIIs (**"Non-Institutional Category"**) of which one-third of the Non-Institutional Category shall be available for allocation to Bidders with an application size of more than ₹200,000 and up to ₹1,000,000 and two-thirds of the Non-Institutional Category shall be available for allocation to Bidders with an application size of more than ₹1,000,000 and under-subscription in either of these two sub-categories of Non-Institutional Category may be allocated to Bidders in the other sub-category of Non-Institutional Category in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received at or above the Offer Price. Further, not less than 35% of the Net Offer shall be available for allocation to RIIs (**"Retail Category"**), in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received from them at or above the Offer Price. All Bidders, other than the Anchor Investors, shall mandatorily participate in this Offer only through the Application Supported by Blocked Amount (**"ASBA"**) process, providing details of their respective bank accounts (including UPI ID *(defined hereinafter)* for UPI Bidders *(defined hereinafter)* in which the Bid amount will be blocked by the Self Certified Syndicate Banks (**"SCSBs"**) or the Sponsor Bank(s) under the UPI Mechanism, as the case may be, to the extent of the respective Bid Amounts. Anchor Investors are not permitted to participate in the Anchor Investor Portion through the ASBA process. Further, Equity Shares will be allocated on a proportionate basis to Eligible Employees applying under the Employee Reservation Portion, subject to valid Bids received from them at or above the Offer Price. For further details, see *"Offer Procedure"* beginning on page 581 of the RHP.

**Bidders/ Applicants should ensure that DP ID, PAN, Client ID and UPI ID (for UPI Bidders bidding through the UPI Mechanism) are correctly filled in the Bid cum Application Form. The DP ID, PAN and Client ID provided in the Bid cum Application Form should match with the DP ID, PAN, Client ID available in the Depository database, otherwise, the Bid cum Application Form is liable to be rejected. Bidders/ Applicants should ensure that the beneficiary account provided in the Bid cum Application Form is active. Bidders/Applicants should note that on the basis of the PAN, DP ID, Client ID and UPI ID (for UPI Bidders bidding through the UPI Mechanism) as provided in the Bid cum Application Form, the Bidder/Applicant may be deemed to have authorised the Depositories to provide to the Registrar to the Offer, any requested Demographic Details of the Bidder/Applicant as available on the records of the depositories. These Demographic Details may be used, among other things, for giving Allotment Advice or unblocking of ASBA Account or for other correspondence(s) related to the Offer. Bidders/Applicants are advised to update any changes to their Demographic Details as available in the records of the Depository Participant to ensure accuracy of records. Any delay resulting from failure to update the Demographic Details would be at the Bidders'/Applicants' sole risk. Investors must ensure that their PAN is linked with Aadhaar and are in compliance with CBDT notification dated February 13, 2020 and press release dated June 25, 2021, read with press release dated September 17, 2021 and CBDT circular no.7 of 2022, dated March 30, 2022 read with press release dated March 28, 2023 and any subsequent press releases in this regard.**

**Contents of the Memorandum of Association of our Company as regards its objects:** For information on the main objects of our Company, please see the section **"*History and Certain Corporate Matters*"** on page 350 of the RHP. The Memorandum of Association of our Company is a material document for inspection in relation to the Offer. For further details, please see the section titled **"*Material Contracts and Documents for Inspection*"** on page 623 of the RHP.

**Liability of the members of our Company:** Limited by shares

**Amount of share capital of our Company and Capital structure:** As on the date of the RHP, the authorised share capital of the Company is ₹ 254,800,000 divided into 127,400,000 Equity Shares of face value ₹ 2 each, Preference Shares comprising is ₹25,000,000 divided into 2,500,000 CCPS of face value of ₹10 each and ₹70,000,000 divided into 35,000,000 Bonus CCPS of face value of ₹2 each. The issued, subscribed and paid-up share capital of the Company is ₹ 185,301,598 divided into 92,650,799 Equity Shares of face value ₹ 2 each. For details, please see the section titled ***"Capital Structure"*** on page 134 of the RHP.

**Names of signatories to the Memorandum of Association of our Company and the number of Equity Shares subscribed by them:** The initial signatories to the Memorandum of Association of our Company are Vikram Vuppala and Pullaiah Vuppala. For details of the share capital history of our Company, please see the section titled ***"Capital Structure"*** on page 134 of the RHP.

**Listing:** The Equity Shares of face value of ₹2 each that will be offered through the Red Herring Prospectus are proposed to be listed on the stock exchanges being BSE and NSE. Our Company has received 'in-principle' approvals from BSE and NSE for the listing of the Equity Shares pursuant to the letters each dated October 7, 2025. For the purposes of the Offer, National Stock Exchange of India Limited is the Designated Stock Exchange. A copy of the Red Herring Prospectus and the Prospectus shall be filed with the RoC in accordance with Sections 26(4) and 32 of the Companies Act, 2013. For details of the material contracts and documents available for inspection from the date of the Red Herring Prospectus until the Bid/Offer Closing Date, see ***"Material Contracts and Documents for Inspection"*** on page 623 of the RHP.

**Disclaimer Clause of the Securities and Exchange Board of India ("SEBI"):** SEBI only gives its observations on the Offer documents and this does not constitute approval of either the Offer or the specified securities or the RHP. The investors are advised to refer to page 498 of the RHP for the full text of the disclaimer clause of SEBI.

**Disclaimer Clause of NSE (Designated Stock Exchange):** It is to be distinctly understood that the permission given by NSE should not in any way be deemed or construed that the Issue Document has been cleared or approved by NSE nor does it certify the correctness or completeness of any of the contents of the RHP. The investors are advised to refer to page 500 of the RHP for the full text of the Disclaimer Clause of NSE.

**Disclaimer Clause of BSE :** It is to be distinctly understood that the permission given by BSE should not in any way be deemed or construed that the RHP has been cleared or approved by BSE nor does it certify the correctness or completeness of any of the contents of the RHP. The investors are advised to refer to page 500 of the RHP for the full text of the Disclaimer Clause of BSE.

**General Risk:** Investments in equity and equity-related securities involve a degree of risk and investors should not invest any funds in the Offer unless they can afford to take the risk of losing their entire investment. Bidders are advised to read the risk factors carefully before taking an investment decision in the Offer. For taking an investment decision, Bidders must rely on their own examination of our Company and the Offer, including the risks involved. The Equity Shares of face value of ₹2 each have not been recommended or approved by the SEBI, nor does SEBI guarantee the accuracy or adequacy of the contents of the Red Herring Prospectus. Specific attention of the Bidders is invited to ***"Risk Factors"*** beginning on page 49 of the RHP.

| BOOK RUNNING LEAD MANAGERS | | | | REGISTRAR TO THE OFFER | COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER |
|---|---|---|---|---|---|
| ICICI Securities | AMBIT Acumen at work | IIFL CAPITAL | NOMURA | KFINTECH | **Kishore Kathri**<br>5th Floor, D Block, iLabs Centre, Plot 18, Software Units Layout, Survey No. 64, Madhapur, Shaikpet, Hyderabad - 500 081, Telangana, India<br>**Tel:** +91 40 4240 8039<br>**E-mail:** cs@nephroplus.com |
| **ICICI Securities Limited**<br>ICICI Venture House, Appasaheb Marathe Marg, Prabhadevi, Mumbai - 400 025<br>Maharashtra, India<br>**Tel:** +91 22 6807 7100<br>**E-mail:** nephroplus.ipo@icicisecurities.com<br>**Website:** www.icicisecurities.com<br>**Contact Person:** Aboli Pitre / Namrata Ravasia<br>**Investor Grievance ID:** customercare@icicisecurities.com<br>**SEBI Registration No.:** INM000011179 | **Ambit Private Limited**<br>Ambit House, 449, Senapati Bapat Marg<br>Lower Parel, Mumbai - 400 013<br>Maharashtra, India<br>**Tel:** + 91 22 6623 3030<br>**E-mail:** nephroplus.ipo@ambit.co<br>**Website:** www.ambit.co<br>**Contact Person:** Siddhesh Deshmukh / Harshita Borad<br>**Investor grievance e-mail:** customerservicemb@ambit.co<br>**SEBI Registration No:** INM000010585 | **IIFL Capital Services Limited**<br>***(formerly known as IIFL Securities Limited)***<br>24th Floor, One Lodha Place, Senapati Bapat Marg<br>Lower Parel (West), Mumbai - 400 013<br>Maharashtra, India<br>**Tel:** + 91 22 4646 4728<br>**E-mail:** nephroplus.ipo@iiflcap.com<br>**Website:** www.iiflcap.com<br>**Contact Person:** Yogesh Malpani / Pawan Kumar Jain<br>**Investor grievance e-mail:** ig.ib@iiflcap.com<br>**SEBI Registration No.:** INM000010940 | **Nomura Financial Advisory and Securities (India) Private Limited**<br>Ceejay House, Level 11, Plot F, Shivsagar Estate<br>Dr. Annie Besant Road, Worli, Mumbai - 400 018<br>Maharashtra, India<br>**Tel:** +91 22 4037 4037<br>**E-mail:** nephroplusipo@nomura.com<br>**Website:** www.nomuraholdings.com/company/group/asia/india/index.html<br>**Contact Person:** Vishal Kanjani / Chirag Shah<br>**Investor grievance e-mail:** investorgrievances-in@nomura.com<br>**SEBI Registration No:** INM000011419 | **KFin Technologies Limited**<br>Selenium, Tower B, Plot No - 31 and 32<br>Financial District, Nanakramguda Serilingampally, Hyderabad - 500 032,<br>Telangana, India<br>**Tel:** +91 40 6716 2222<br>**E-mail:** nephrocare.ipo@kfintech.com<br>**Website:** www.kfintech.com<br>**Contact Person:** M Murali Krishna<br>**Investor grievance email:** einward.ris@kfintech.com<br>**SEBI Registration Number:** INR000000221 | Bidders can contact our Company Secretary and Compliance Officer, the BRLMs or the Registrar to the Offer in case of any pre-Offer or post-Offer related problems, such as non-receipt of letters of Allotment, non-credit of Allotted Equity Shares in the respective beneficiary account, non-receipt of refund orders or non-receipt of funds by electronic mode, etc. For all Offer-related queries and for redressal of complaints, investors may also write to the BRLMs. |

**AVAILABILITY OF THE RHP:** Investors are advised to refer to the RHP and the section titled *"Risk Factors"* on page 49 of the RHP, before applying in the Offer. A copy of the RHP shall be available on website of SEBI at www.sebi.gov.in, websites of the Stock Exchanges i.e. BSE Limited and National Stock Exchange of India Limited at www.bseindia.com and www.nseindia.com, respectively, and on the website of the Company at Company at www.nephroplus.com and at the websites of the BRLMs, i.e., ICICI Securities Limited, Ambit Private Limited, IIFL Capital Services Limited *(formerly known as IIFL Securities Limited)* and Nomura Financial Advisory and Securities (India) Private Limited at www.icicisecurities.com, www.ambit.co, www.iiflcap.com and www.nomuraholdings.com/company/group/asia/india/index.html, respectively

**AVAILABILITY OF THE ABRIDGED PROSPECTUS:** A copy of the abridged prospectus shall be available on the website of the Company, the BRLMs and the Registrar to the Offer at www.nephroplus.com, www.icicisecurities.com, www.ambit.co, www.iiflcap.com and www.nomuraholdings.com/company/group/asia/india/index.html and www.kfintech.com, respectively.

**AVAILABILITY OF BID CUM APPLICATION FORMS:** Bid cum Application Forms can be obtained from the Registered and Corporate Office of **NEPHROCARE HEALTH SERVICES LIMITED, Tel:** +91 40 4240 8039; **BRLMs : ICICI Securities Limited, Tel:** +91 22 6807 7100; **Ambit Private Limited, Tel:** + 91 22 6623 3030, **IIFL Capital Services Limited, Tel:** + 91 22 4646 4728 and **Nomura Financial Advisory and Securities (India) Private Limited, Tel:** +91 22 4037 4037 and **Syndicate Members:** ICICI Securities Limited, Ambit Private Limited, IIFL Capital Services Limited *(formerly known as IIFL Securities Limited)* and Nomura Financial Advisory at the select locations of the Sub-syndicate Members, SCSBs, Registered Brokers, RTAs and CDPs participating in the Offer. Bid cum Application Forms will also be available on the websites of BSE and NSE and the Designated Branches of SCSBs, the list of which is available at websites of the Stock Exchanges and SEBI.

**Sub-Syndicate Members:** Anand Rathi Share & Stock Brokers Limited, Axis Capital Limited, Centrum Broking Limited, Centrum Wealth Management Limited, Choice Equity Broking Private Limited, DB(International) Stock Brokers Limited, Eureka Stock & Share Broking Services Limited, Finwizard Technology private Limited, HDFC Securities Limited, J M Financial Services Limited, Jobanputra Fiscal Services Pvt. Limited, Kotak Securities Limited, LKP Securities Limited, Inventure Growth & Securities Limited, Motilal Oswal Financial Services Limited, Nuvama Wealth Management Limited, Prabhudas Liladhar Pvt Limited, Pravin Ratilal Share And Stock Brokers Limited, RR Equity Brokers Pvt Limited, SBICAP Securities Limited, Sharekhan Limited, SMC Global Securities Limited, Systematix Shares and Stocks (India) Limited, Trade Bulls Securities (P) Limited, Upstox Securities Private Limited, Way2wealth brokers Pvt Limited and YES Securities (India) Limited.

**UPI:** UPI Bidders can also Bid through UPI Mechanism.

**Escrow Collection Bank and Refund Bank :** ICICI Bank Limited **Public Offer Account Bank :** Axis Bank Limited **Sponsor Banks:** ICICI Bank Limited and Axis Bank Limited

**All capitalized terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the RHP.**

For **NEPHROCARE HEALTH SERVICES LIMITED**
On behalf of the Board of Directors
*Sd/-*
**Kishore Kathri**
Company Secretary and Compliance Officer

**Place:** Hyderabad, Telangana
**Date:** December 3, 2025

**NEPHROCARE HEALTH SERVICES LIMITED** is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offering of its Equity Shares and has filed the RHP with RoC and the Stock Exchanges on December 2, 2025. The RHP shall be available on the website of SEBI at www.sebi.gov.in, and is available on the websites of the Stock Exchanges i.e. BSE and NSE at www.bseindia.com and www.nseindia.com, respectively, on the website of the Company at Company at www.nephroplus.com and the websites of the BRLMs, i.e., ICICI Securities Limited, Ambit Private Limited, IIFL Capital Services Limited *(formerly known as IIFL Securities Limited)* and Nomura Financial Advisory and Securities (India) Private Limited at www.icicisecurities.com, www.ambit.co, www.iiflcap.com and www.nomuraholdings.com/company/group/asia/india/index.html, respectively. Any potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, see *"Risk Factors"* beginning on page 49 of the RHP. Potential investors should not rely on the DRHP filed with SEBI and the Stock Exchanges, and should instead rely on their own examination of our Company and the Offer, including the risks involved, for making any investment decision.

The Equity Shares offered in the Offer have not been and will not be registered under the U.S. Securities Act of 1933, as amended (the "U.S. Securities Act") or any state securities laws in the United States, and unless so registered, may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and in accordance with any applicable U.S. state securities laws. Accordingly, the Equity Shares are being offered and sold only outside the United States in 'offshore transactions' in compliance with Regulation S under the U.S. Securities Act and the applicable laws of the jurisdictions where such offers and sales are made. The Equity Shares have not been and will not be registered, listed or otherwise qualified in any other jurisdiction outside India and may not be offered or sold, and Bids may not be made by persons in any such jurisdiction, except in compliance with the applicable laws of such jurisdiction.

Adfactors 666/25




# నాలుగో రోజూ నష్టాలే..

## 26వేల దిగువకు నిఫ్టీ-31.46 పాయింట్ల నష్టం చూసిన సెన్సెక్స్-మరోసారి ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి ఫ్లాట్‌గా ముగిశాయి. ఆర్‌బీఐ ఎంపీసీ వేళ మదుపర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ నెల 5న ఆర్‌బీఐ వడ్డీ రేట్లపై ప్రకటన చేయనుంది. దీంతో వరుసగా నాలుగోరోజూ సూచీలకు నష్టాలు తప్పలేదు. ఆఖర్లో కాస్త కొనుగోళ్ల మద్దతు కనిపించినా ప్రయోజనం లేకపోయింది. ఈ క్రమంలోనే నిఫ్టీ మళ్లీ 26వేల మార్కు దిగువన ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 85,150.64 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,138.27) స్వల్ప



లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84,763.64 - 85,269.68 మధ్య ఓ మోస్తరు శ్రేణిలోనే కదలాడింది. చివరికి 31.46 పాయింట్ల నష్టంతో 85,106.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 46.20 పాయింట్ల నష్టంతో 25,986 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.21గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్టీపీసీ, ఎస్‌బీఐ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63.21 డాలర్లు, బంగారం ఔన్సు 4202 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఇండస్ యాప్‌స్టోర్ మోటరోలా భాగస్వామ్యం స్థానిక అన్వేషణ శక్తివృద్ధి

దేశీయ ఆండ్రాయిడ్ యాప్ వేదిక అయిన ఇండస్ యాప్‌స్టోర్ మోటరోలాతో భాగస్వామ్యం కుదుర్చుకుని, మోటరోలా ఫోన్లలో ముందుగానే అందుబాటులోకి రావడం ద్వారా భారత వినియోగదారులకు ప్రాంతీయ భాషల్లో సులభమైన యాప్ అన్వేషణ అనుభవాన్ని అందించనుంది. పన్నెండు భారతీయ భాషలు, మాట ద్వారా శోధన, వీడియో ప్రివ్యూలు వంటి సౌకర్యాలతో ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా రూపొందిన ఈ వేదిక, యాప్ పంపిణీలో ఒకే వనరుపై ఆధారాన్ని తగ్గించి దేశీయ అభివృద్ధిదారులకు సమాన అవకాశాలు కల్పిస్తుంది. మోటరోలా అభిప్రాయం ప్రకారం, ఈ భాగస్వామ్యం భారత వినియోగదారుల కోసం స్థానికంగా సంబంధిత అనుభవాలను మరింత బలోపేతం చేస్తూ, దేశీయ అభివృద్ధిదారులను సరైన వినియోగదారులతో కలిపే దిశలో కొత్త అవకాశాలు సృష్టిస్తుంది.

## క్రెడిట్ అవగాహన యెస్ బ్యాంక్ శక్తివంతమైన భారత నిర్మాణం

యెస్ బ్యాంక్ దేశవ్యాప్తంగా ప్రజల్లో క్రెడిట్ జ్ఞానాన్ని పెంచి ఆర్థిక ఆత్మవిశ్వాసాన్ని బలోపేతం చేయడానికి "స్కోర్ క్యా హువా" అనే సామాజిక కార్యక్రమాన్ని ప్రారంభించింది. దేశంలోని యువ పారిశ్రామికవేత్తలు నుండి తమ మొదటి ఋణం కోసం చూస్తున్న వ్యక్తుల వరకు, ఎవరికైనా అవసరమైన మూడు అంకెల క్రెడిట్ విలువపై అవగాహన తక్కువగా ఉండటాన్ని గుర్తించి, ఈ ఉద్యమం ఉచితంగా క్రెడిట్ పరీక్షలు, సులభమైన వివరణలు, రోజువారీ ఆర్థిక అలవాట్లు క్రెడిట్ విలువపై ఎలా ప్రభావం చూపుతాయో తెలిపే మార్గదర్శక విషయాలను అందిస్తోంది.

# యుఫ్లెక్స్ ఫ్లెక్సీట్యూబ్స్ కాస్మోప్రోఫ్ ఇండియా 2025లో ప్రదర్శన

## అందం, వ్యక్తిగత సంరక్షణ రంగాలకు ఆధునిక, సస్టైనబుల్ ట్యూబ్ ప్యాకేజింగ్-భద్రత, ఉత్పత్తి రక్షణ మరియు బ్రాండ్ విలువ పెంచే ఫీచర్లు




యుఫ్లెక్స్ లిమిటెడ్ సంస్థ యొక్క ట్యూబ్ ప్యాకేజింగ్ విభాగమైన ఫ్లెక్సీట్యూబ్స్ ముంబైలో డిసెంబర్ 4-6, 2025 వరకు జరగనున్న కాస్మోప్రోఫ్ ఇండియా 2025లో తన ఆధునిక మరియు సస్టైనబుల్ ట్యూబ్ ప్యాకేజింగ్ పరిష్కారాలను ప్రదర్శిస్తోంది. ఈ పరిష్కారాలు ప్రత్యేకంగా భారత అందం, వ్యక్తిగత సంరక్షణ రంగానికి సరిపోతాయి. ఫ్లెక్సీట్యూబ్స్ స్కిన్‌కేర్, హెయిర్‌కేర్, కాస్మెటిక్స్ మరియు ఇతర బ్యూటీ సెగ్మెంట్ల కోసం వినూత్న ట్యూబ్ ప్యాకేజింగ్ పద్ధతులను అందిస్తోంది, ఇవి అధిక ఫంక్షనాలిటీ, ఆకర్షణీయ షెల్ఫ్ ప్రదర్శన మరియు బ్రాండ్ రక్షణను కలిగిస్తాయి.

ఫ్లెక్సీట్యూబ్స్ హై-డెఫినిషన్ రోటోగ్రేవర్ రివర్స్ ప్రింటింగ్ సాంకేతికత ద్వారా 360-డిగ్రీ ట్యూబ్ ప్యాకేజింగ్ పరిష్కారాలను అందిస్తుంది. ఇది మ్యాట్, గ్లాస్, డ్యూయల్ మ్యాట్-గ్లాస్, హాలోగ్రాఫిక్ మెటాలిక్, మ్యాట్ మెటాలిక్ లాంటి ప్రీమియం ఫినిష్‌లను సాధ్యమే చేస్తుంది. ఇందులో ఎంవిటిఆర్, ఓటిఆర్ వంటి ముఖ్యమైన బారియర్ లక్షణాలను కాపాడుతూ ప్యాకేజింగ్ పదార్థాన్ని గరిష్ఠంగా వినియోగించవచ్చు.

ఇతర ఫీచర్లలో అవుట్ మరియు కోవర్ భద్రతా అంశాలు, మైక్రో టెక్స్ట్, హిడెన్ టెక్స్ట్, యువి ఇంక్ ప్రింటింగ్, హాలోగ్రాఫిక్ ఫీచర్లు ఉంటాయి. అలాగే, సస్టైనబుల్ ట్యూబ్ లైన్లు పేపర్-బేస్డ్, రీసైక్లబుల్, పిసిఆర్ ఆధారిత, లైట్‌వెయిట్ ట్యూబ్ నిర్మాణాలు పర్యావరణానికి మద్దతుగా మరియు బ్రాండ్ విలువ పెంచే విధంగా రూపొందించబడ్డాయి. ఫ్లెక్సీట్యూబ్స్ యొక్క పరిష్కారాలు సస్టైనబిలిటీ, భద్రత, ప్రీమియం పనితీరు మరియు ప్రత్యేకమైన బ్రాండ్ ఆకర్షణను కలిపి అందిస్తున్నాయి.

## వీవో జైస్ చిత్రీకరణ శ్రేణి శక్తి పనితీరు ప్రవేశం




వీవో ఇండియా తన కొత్త ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లైన వీవో ఎక్స్ మూడు వందలు మరియు ఎక్స్ మూడు వందలు ప్రోను భారత మార్కెట్లో ఆవిష్కరించి అత్యాధునిక ఫోటోగ్రఫీ, శక్తివంతమైన పనితీరు, కృత్రిమ మేధస్సు ఆధారిత అనుభవాలను కొత్త స్థాయికి తీసుకెళ్లింది. జైస్ సహకారంతో అభివృద్ధి చేసిన రెండు లక్షల పిక్సెల్ల ప్రధాన కెమెరా, దీర్ఘ దూర చిత్రీకరణకు అనువైన టెలిఫోటో సామర్థ్యం, పక్షి చిత్రాల కోసం ప్రత్యేక మోడ్ వంటి ఆధునిక ఫీచర్లు ఈ శ్రేణికి ప్రత్యేకతను తీసుకువచ్చాయి. వీవో స్వీయ అభివృద్ధి చేసిన చిత్ర ప్రాసెసింగ్ చిప్‌లు, అనువర్తన కాంతి వ్యవస్థ, ప్రొఫెషనల్ స్థాయి వీడియో సాధనాలు, సృజనాత్మక చిత్ర రూపాంతరాల కోసం కృత్రిమ మేధస్సు వంటి అంశాలు వినియోగదారులకు అత్యుత్తమ సృజనాత్మక నియంత్రణను అందిస్తున్నాయి. కొత్త ఒరిజిన్ ఓఎస్ ఆరు ద్వారా వేగం, వ్యక్తిగతీకరణ, భద్రత మరింత మెరుగుపడగా, దీర్ఘకాలపు నవీకరణ హామీతో విస్తృత మద్దతు లభిస్తోంది. మిడియాటెక్ డైమెన్సిటీ ప్రాసెసర్, పెద్ద బ్యాటరీ, వేగవంతమైన ఛార్జింగ్ ఈ శ్రేణిని మరింత సమర్థవంతంగా మార్చాయి. దేశంలోనే తయారు చేసిన ఈ పరికరాలు భారత వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన విలాస అనుభవాన్ని చేరువ చేస్తున్నాయి.

## వీటైటాన్ వీకార్డియో హృదయ పర్యవేక్షణ కృత్రిమ మేధస్సు పరికరం




ఆరోగ్య సాంకేతిక రంగంలో స్వదేశీ ఆవిష్కరణలను ముందుకు తీసుకువెళ్తూ వీటైటాన్ సంస్థ తేలికపాటి, ధరించగల ఒక్క-లీడ్ హృదయ పర్యవేక్షకమైన వీకార్డియోను ప్రవేశపెట్టింది. ఇంటి వద్ద, వృద్ధాప్య సంరక్షణలో, క్లినిక్‌లలో నిరంతర హృదయ స్పందన పరిశీలన అందించే ఈ పరికరం కృత్రిమ మేధస్సు ఆధారిత తక్షణ విశ్లేషణతో హృదయ రిత్మ లోపాలను ముందుగానే గుర్తిస్తుంది. తక్షణ సూచనలు, నిరంతర చిత్రీకరణ, వారాంతర విశ్లేషణ, వైద్యులకు స్పష్టమైన నివేదికలు అందించగల సామర్థ్యంతో వీకార్డియో చికిత్సా ప్రక్రియను వేగవంతం చేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో నిపుణుల అందుబాటు తక్కువగా ఉన్నప్పుడు ముందస్తు స్క్రీనింగ్ ద్వారా హృదయ సమస్యలను గుర్తించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఆసుపత్రులు మరియు క్లినిక్‌లు దూరం నుంచే రోగులను పర్యవేక్షించగల అవకాశం కల్పించడం ద్వారా హృదయ సంరక్షణ ఖర్చు, క్లిష్టత తగ్గి, సేవలు మరింత అందుబాటులోకి వస్తాయి. 2010లో స్థాపించబడిన వీటైటాన్ వివిధ వైద్య విభాగాల్లో స్వీయ అభివృద్ధి చేసిన సాంకేతిక పరిష్కారాలను అందిస్తూ ఆరోగ్య సంరక్షణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కట్టుబడి ఉంది.




# ఎల్ ఐసికి ఆర్థికశాఖ సలహా ఇవ్వదు

**- అదానీ గ్రూప్ పెట్టుబడుల్లో మా ప్రమేయం లేదు - కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**



న్యూఢిల్లీ : అదానీ గ్రూప్?లో భారత జీవిత బీమా సంస్థ (ఎల్?ఐసీ) భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టడంపై వస్తున్న విమర్శలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ప్రభుత్వ యాజమాన్యంలోని బీమా సంస్థ అయినప్పటికీ, పెట్టుబడుల విషయంలో ఎల్?ఐసీకి ఆర్థిక మంత్రిత్వశాఖ ఎలాంటి సలహాలు, ఆదేశాలు జారీ చేయదని లోక్?సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అదానీ గ్రూప్?లో ఎల్?ఐసీ పెట్టిన పెట్టుబడులు కేవలం ఎస్?ఓపీ (స్టాండర్డ్? ఆపరేటింగ్? ప్రొసీజర్?) ప్రకారం జరిగాయని ఆమె పేర్కొన్నారు."ఎల్?ఐసీ ప్రధానంగా కంపెనీల ఫండమెంటల్స్?, భవిష్యత్? వృద్ధి అంచనాలు, రిస్క్, విశ్వసనీయత ఆధారంగా పెట్టుబడి నిర్ణయాలు తీసుకుంటుంది. అలాగే ఎస్?పీఓ ప్రకారం, అదానీ గ్రూప్?నకు చెందిన ఓ అరడజను లిస్టెడ్ కంపెనీల్లో రూ.38,658.85 కోట్ల (బుక్? వాల్యూ) విలువైన షేర్లను కొనుగోలు చేసింది. అలాగే డెట్ సాధనాల్లో రూ.9,625.77 కోట్ల పెట్టుబడి పెట్టింది" అని నిర్మలా సీతారామన్ తెలిపారు. వాస్తవానికి ఎల్?ఐసీ పెట్టుబడి నిర్ణయాలు 1938 బీమా చట్టంలోని నిబంధనలు, భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి సంస్థ (%×=ణూ×%), ఆర్?బీఐ, సెబీ నిబంధనలకు అనుగుణంగా ఉంటాయని ఆమె? స్పష్టం చేశారు.

**బలవంతంగా పెట్టుబడులు పెట్టించారు!**

ఈ ఏడాది అక్టోబర్?లో ది వాషింగ్టన్ పోస్టు ఓ నివేదికను ప్రచురించింది. అందులో భారత ఆర్థిక శాఖపై తీవ్ర ఆరోపణలు చేసింది. "పోర్టు నుంచి ఎనర్జీ వరకు అదానీ గ్రూప్ సంస్థలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, వాటిపై యూఎస్?లో స్క్రూటినీ జరుగుతున్నప్పుడు, భారత ఆర్థిక శాఖ అధికారులు ఎల్?ఐసీపై ఒత్తిడి తెచ్చి, అదానీ గ్రూప్? సంస్థల్లో పెట్టుబడులు పెట్టించారు" అని ఆరోపించింది. ఇందుకు సాక్ష్యంగా 2025 మే నెలలో ఎల్ఐసీ నేరుగా అదానీ పోర్ట్స్? అండ్ సెజ్?లో 570 మిలియన్? యూఎస్ డాలర్లు (సుమారు రూ.5వేల కోట్లు) పెట్టుబడి పెట్టిందని పేర్కొంది. దీనిపై స్పందించిన నిర్మలా సీతారామన్?, "బోర్డు ఆమోదించిన విధానాల ప్రకారమే అదానీ గ్రూప్?కు చెందిన అదానీ పోర్ట్స్? స్పెషల్? ఎకనామిక్ జోన్?లో ఎల్?ఐసీ రూ.5000 కోట్లు పెట్టుబడి పెట్టింది" అని పేర్కొన్నారు.

**టాప్?-500 కంపెనీల్లో ఎల్?ఐసీ పెట్టుబడులు**

"ఎన్?ఎస్?ఈ, బీఎస్?ఈల్లోని టాప్?-500 కంపెనీల్లో ఎల్?ఐసీ పెట్టుబడులు పెట్టింది. 2025 సెప్టెంబర్? 30 నాటికి నిఫ్టీ-50 కంపెనీల్లో ఎల్?ఐసీ పెట్టిన పెట్టుబడుల విలువ (బుక్ వాల్యూ) రూ.4,30,776.97 కోట్లు. ఇది దాని మొత్తం ఈక్విటీ పెట్టుబడుల్లో 45.85 శాతం. వాస్తవానికి ఈ ఎల్?ఐసీ పెట్టుబడులకు సంబంధించిన నిర్ణయాలను కన్?కరెంట్ ఆడిటర్లు, చట్టబద్ధమైన ఆడిటర్లు, సిస్టమ్ ఆడిటర్లు, ఐఎఫ్?సీ ఆడిటర్లు, ఇంటర్నల్ విజిలెన్స్? టీమ్? నిర్ణయిస్తాయి. పైగా ఐఆర్?డీఏఐ కూడా వీటిపై కాలానుగుణంగా తనిఖీలు చేస్తుంటుంది. ఈ విషయంలో ప్రభుత్వ ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండదు" అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్?సభకు తెలిపారు.

"ఎల్?ఐసీకి - రిలయన్స్ ఇండస్ట్రీస్?లో అత్యధికంగా రూ.40,901.38 కోట్లు ఈక్విటీ పెట్టుబడులు ఉన్నాయి. ఆ తరువాత ఇన్ఫోసిస్?లో రూ.38,846.33 కోట్లు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్?లో రూ.31,926.89 కోట్లు, హెచ్?డీఎఫ్?సీ బ్యాంకులో రూ.31,664.69 కోట్లు, హిందూస్థాన్ యూనిలివర్?లో రూ.30,133.49 కోట్ల మేర పెట్టుబడులు ఉన్నాయి.

**ఏ కంపెనీలో ఎంతంటే?**

ఇక అదానీ గ్రూప్ సంస్థల విషయానికి వస్తే, 'అదానీ టోటల్? గ్యాస్? లిమిటెడ్'?లో ఎల్?ఐసీ రూ.8,646.82 కోట్లు పెట్టుబడులు పెట్టింది. అంటే ఎల్?ఐసీ పెట్టుబడులు పెట్టిన పెద్ద కంపెనీల లిస్టులో ఇది 25వ స్థానంలో ఉంది. ఇక అదానీ ఎంటర్?ప్రైజెస్?లో రూ.8,470.60 కోట్లు ఇన్వెస్ట్ చేసింది. అంటే ఇది 27వ స్థానంలో ఉంది. అంబుజా సిమెంట్?లో రూ.5,787.73 కోట్లు (40వ స్థానం), %ూూబాజ్జు%లో రూ.5,681.10 కోట్లు (43వ స్థానం)లో ఉన్నాయి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్? లిమిటెడ్?లో రూ.3,729.68 కోట్లు (65వ స్థానం), అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్?లో రూ.3,486.10 కోట్లు (71వ స్థానం), ఏసీసీలో రూ.2,856.82 కోట్లు (81వ స్థానం)లో ఉన్నాయి" అని నిర్మలా సీతారామన్ వెల్లడించారు."సెబీ మార్గదర్శకాల ప్రకారం, ఒక శాతం లేదా అంతకంటే ఎక్కువ మొత్తంలో పెట్టిన పెట్టుబడుల గురించి, వాటాదారుల పేర్ల గురించి వెల్లడించాలి. దీని ప్రకారం ఎల్?ఐసీ 1 శాతం కంటే ఎక్కువ ఈక్విటీ పెట్టుబడులు కలిగి ఉన్న కంపెనీల సమాచారాన్ని పబ్లిక్ డొమైన్?లో ఉంచింది" అని ఆర్థిక మంత్రి తెలిపారు.

**బిగ్ ఫిష్?**

ఎల్ఐసీ ఒక సాధారణ సంస్థ కాదు. దీనికి రూ.41 లక్షల కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయి. ఇది భారతదేశంలోనే అతిపెద్ద సంస్థాగత పెట్టుబడిదారు. ఇది దాదాపు ప్రతి ప్రధాన రంగంలో పెట్టుబడులు పెట్టింది. ఈ సంస్థ గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సంస్థల్లో పెట్టిన పెట్టుబడులు 2 శాతం కంటే తక్కువే కావడం గమనార్హం.

# బెంగాల్‌లో ఎస్ఐఆర్..చేసి తీరుతాం

**అర్హత ఉన్న ఓటర్లను చేర్పించండి**

**అనర్హులను జాబితాలో తొలగించేలా చూడండి**

**.. విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని ఎంపీల ప్రధాని హితబోధ**

**పశ్చిమ బెంగాల్ ఎంపీలతో మోడీ ప్రత్యేక సమావేశం**



న్యూఢిల్లీ : పశ్చిమబెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్‌కు చెందిన భాజపా ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అలాగే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండా.. విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని బెంగాల్ భాజపా ఎంపీలకు హితబోధ చేశారు. అంతేగాకుండా ఆ రాష్ట్రంలో భాజపా ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. 2021లో ఆ సంఖ్య 65కు చేరింది. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలతో పేర్కొన్నారు. కాగా.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందన వచ్చింది.

**'సర్' నిర్వహణకు ఈసీ కారణాలు సాకులే** ఇదిలాఉంటే.. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా.. ఎంత ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని గతంలో విరుచుకుపడ్డారు. "మీరు నన్ను లక్ష్యంగా చేసుకుని బెంగాల్‌లో రాజకీయంగా దెబ్బకొట్టాలని చూస్తే... దేశవ్యాప్తంగా మీ పార్టీ పునాదులను కదిలిస్తా. గాయపడిన పులి మరింత ప్రమాదకరమైనది" అని భాజపాపై ధ్వజమెత్తారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితా బయటకు వచ్చిన తర్వాత.. ఈసీ, భాజపా సృష్టించిన గందరగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని తెలిపారు.

# బహుజనులకు బహిరంగ ద్రోహం

**ఇది మోడీ ప్రభుత్వం నిర్వాకం - పార్లమెంట్లో చర్చ, ప్రజల అభిప్రాయం లేకుండానే కులగణన - చర్యలు తీసుకున్నారని రాహుల్ గాంధీ విమర్శలు**



న్యూఢిల్లీ : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలోని బహుజనులను బహిరంగంగానే ద్రోహం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక నిర్దిష్ట ఫ్రేమ్వర్క్, ఒక నిర్దిష్ట కాలపరిమితి ప్రణాళిక, ఒక పార్లమెంట్లో చర్చ, ప్రజల అభిప్రాయం లేకుండానే కులగణన చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారని విమర్శించారు. "జనగణనపై పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్న అడిగితే వారి ఇచ్చిన సమాధానం షాకింగ్గా ఉంది. దీనిపై ఒక నిర్దిష్ట ఫ్రేమ్వర్క్, ఒక నిర్దిష్ట కాలపరిమితి ప్రణాళిక, ఒక పార్లమెంట్లో చర్చ, ప్రజల అభిప్రాయం సేకరించలేదు. కనీసం కులగణనను విజయవంతంగా నిర్వహించిన రాష్ట్రాల నుంచి వివరాలు అడిగి తెలుసుకందామన్న ఆలోచన లేదు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశంలోని బహుజనులకు బహిరంగంగానే ద్రోహం చేస్తున్నారు." అని రాహుల్ గాంధీ అన్నారు.

అంతకుముందు జనగణన వివరాలు, కాల వ్యవధి, ప్రశావళి సహా నిబంధనలు చెప్పాలంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. ముసాయిదా ప్రశ్నలు ప్రచురించి వీటిపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి సలహాలు అడిగే ప్రతిపాదన ప్రభుత్వానికి ఉందా అని అడిగారు. దీంతోపాటు వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన కులగణన సర్వేల నుంచి సూచనలు తీసుకుంటారా అని చెప్పాలని కోరారు.

**రెండు దశల్లో జనగణన : కేంద్రం**

ఈ క్రమంలోనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నలపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం, దేశంలో జనగణన రెండు దశల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించింది. 2026 ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య మొదటి దశ, 2027 ఫిబ్రవరిలో రెండో దశ జనగణన జరుగుతుందని లోక్సభకు తెలిపింది. రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నకు, కేంద్ర హోం శాఖ సహాయమంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానం ఇచ్చారు. జనగణన తొలిదశలో హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్, రెండోదశలో జనాభా లెక్కల సేకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సౌలభ్యానికి అనుగుణంగా 30 రోజుల వ్యవధిలోనే సెన్సెస్ ప్రక్రియ జరుగుతుందని నిత్యానంద్ రాయ్ చెప్పారు. జనాభా లెక్కలను 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1 మధ్యలో సేకరిస్తారని వెల్లడించారు. అయితే లద్దాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని మంచుతో కప్పబడే ప్రాంతాల్లో మాత్రం జనగణన 2026 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 1 మధ్య జరుగుతుందని నిత్యానంద్ తెలిపారు.

రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నిర్ణయించిన విధంగా, కుల గణన కూడా ఈ జనాభా గణనలోనే జరుగుతుందని నిత్యానంద్ రాయ్ స్పష్టం చేశారు. ఇప్పుడు చేపట్టబోయే జనాభా లెక్కలను మొబైల్ యాప్ల ద్వారా డిజిటల్ రూపంలో సేకరించనున్నట్లు ఆయన తెలిపారు. మంత్రిత్వశాఖలు, విభాగాలు, సంస్థలు, సెన్సెస్ డేటా యూజర్ల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు ఆధారంగా జన గణన ప్రశ్నాపత్రాన్ని రూపొందించినట్లు నిత్యానంద్ రాయ్ చెప్పారు. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థలు, సెన్సెస్ డేటా యూజర్ల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు ఆధారంగా 30కి పైగా ప్రశ్నలతో జన గణన ప్రశ్నల పత్రాన్ని రూపొందించినట్లు వివరించారు. మన దేశంలో జన గణనకు 150 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని గుర్తు చేశారు.

# ఆరావళి కొండలపై కేంద్రం చర్యలు- డెత్ వారెంట్ ఇచ్చినట్లే

**పర్వతాల భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా ఉన్నాయి - - కేంద్ర ప్రభుత్వంపై సోనియా గాంధీ తీవ్ర విమర్శలు**

న్యూఢిల్లీ : ఆరావళి పర్వతాల భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ మండిపడ్డారు. ఇది డెత్ వారెంటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల్లో పర్యావరణంపై నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని ఆరోపించారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భారత్ పర్యావరణంపై హిందీలో రాసిన ఓ వ్యాసంలో ఈ మేరకు పేర్కొన్నారు."గుజరాత్ నుంచి రాజస్థాన్ మీదుగా హరియాణా వరకు విస్తరించిన ఆరావళి శ్రేణి భారత భౌగోళిక స్వరూపం, చరిత్రలో కీలక పాత్ర పోషించింది. ఇప్పటికే అక్రమ మైనింగ్తో నాశనం అవుతున్న ఈ కొండలకు మోదీ ప్రభుత్వం దాదాపు డెత్ వారెంట్ ఇచ్చింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్కు అనుమతించింది. ఇది ఆరావళి శ్రేణిలోని 90 శాతం భాగాన్ని నాశనం చేయడానికి మాఫియాకు బహిరంగంగా ఆహ్వానించినట్లే. ప్రభుత్వ విధానాల్లో పర్యావరణంపై కొనసాగుతున్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. ఇది వన్యప్రాణుల రక్షణ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. వెంటనే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలి" -సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

**చట్టాలను బలహీనరిచే కేంద్రం**

ఆరావళి పర్వతాలు థార్ ఎడారి విస్తరణను అరికట్టాయని సోనియా గాంధీ వ్యాసంలో వివరించారు. 'రాజస్థాన్లోని చిత్తోర్గఢ్, రణథంబోర్ వంటి కోటలకు రక్షణగా నిలిచాయి. ఉత్తర-పశ్చిమ భారతీయ సమాజాల ఆధ్యాత్మిక పునాదిగా ఉన్నాయి. అక్రమ మైనింగ్ ద్వారా ఇప్పటికే నాశనమైన ఈ కొండలపై మోదీ ప్రభుత్వం ఇప్పుడు డెత్ వారెంట్పై సంతకం చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆరావళి చివరి భాగంలో ఉన్న దిల్లీ మరోసారి గాలి కాలుష్యాన్ని ఎదుర్కొంటుంది. దుమ్ము, పొగ, కాలుష్య కణాలు కోట్లాది మంది ప్రజలను నెమ్మదిగా చంపుతున్నాయి. పది నగరాల్లో సంవత్సరానికి 34,000 మరణాలు జరుగుతున్నాయని గణంకాలు చెబుతున్నాయి. అధికారంలోకి వచ్చినప్పడి నుంచి మోదీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ప్రకృతి వనరులను దోపిడీ అయ్యేలా మార్పులు చేయడం, చట్టాలను బలహీనపరచడం ఇవి ప్రభుత్వ ధోరణిగా మారాయి. పర్యావరణ మంత్రిత్వ శాఖ నిబంధనలు అమలు చేసే సంస్థ కాదు. వాటిని బలహీనపరిచే కేంద్రంగా మారింది' అని సోనియా గాంధీ ఆరోపించారు.



నవంబర్ 20న, మాజీ సీజేఐ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం, పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఆరావళి పరిధిని మార్పును ఆమోదించింది. ఆరావళి పర్వతాల్లో మైనింగ్ కోసం చేసిన సిఫారుసులను కూడా ఆమోదించింది. సుస్థిర మైనింగ్ కోసం నిర్వహణ ప్లాన్ను సిద్ధం చేయాలని పర్యావరణ మంత్రిత్వశాఖను సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ ప్రణాళిక పూర్తయ్యే వరకు కొత్త మైనింగ్ లీజులు మంజూరు చేయకూడదని పేర్కొంది. మైనింగ్కు అనుమతించేవి, పర్యావరణపరంగా సున్నితమైన, సంరక్షణకు కీలకమైన ప్రాంతాలు గుర్తించాలని, అలాగే మైనింగ్ అనంతరం పునరుద్ధరణ, పునరావస చర్యలను చేర్చాలని తెలిపింది.

ప్రపంచంలోనే పురాతనమైన పర్వతశ్రేణుల్లో ఆరావళి ఒకటి. వాటిలో మితిమీరిన మానవ కార్యకలాపాలు, వనరుల దోపిడీ కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దానివల్ల పలు రాష్ట్రాలతో పాటు రాజధాని దిల్లీ ప్రాంతం సైతం భవిష్యత్తులో తీవ్ర వాతావరణ దుష్పరిణామాలతో ప్రమాదం పొంచి ఉందని ఎప్పటినుంచో ఆందోళనలు వినిపిస్తున్నాయి.

# భారత్‌ను ముక్కలుగా చేసేస్తాం

**అంత వరకూ బంగ్లాదేశ్ ప్రశాంతంగా ఉండదు**

**భారత్ పై బంగ్లాదేశ్ మాజీ ఆర్మీ జనరల్ అబ్దుల్లా అమ్మానా అజ్మీ విష వ్యాఖ్యలు**



ఢాకా : భారత్పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు బంగ్లాదేశ్ మాజీ ఆర్మీ జనరల్ అబ్దుల్లా అమ్మానా అజ్మీ. భారత్ను ముక్కలుముక్కలుగా చేసేంత వరకూ బంగ్లాదేశ్ ప్రశాంతంగా ఉండదన్నారు. వర్చువల్గా జరిగిన ఓ చర్చ కార్యక్రమంలో మాట్లాడిన అతడు, ఈ మేరకు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కాగా, ఇతడు జమాత్ ఇ ఇస్లామీ మాజీ చీఫ్ గులామ్ అజామ్ కుమారుడు. 1971 బంగ్లాదేశ్ విముక్త పోరాటంలో హిందువుల ఊచకోతకు ఇతడిని కారకుడిగా తేల్చారు. అయితే, అజ్మీ ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. అతడు తరచూ భారత్కు వ్యతిరేకంగా మత విద్వేషాలను రెచ్చగొడుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటాడు. భారత్-బంగ్లాదేశ్ మధ్య మాజీ ప్రధాని షేక హసీనా అప్పగింతపై ప్రతిష్టంభన నెలకొన్న సమయంలో ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్..

**నలుగురు మావోయిస్టులు మృతి**

బీజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య తీవ్ర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు అధికార వర్గాలు ధృవీకరించాయి. ప్రస్తుతం సంఘటన జరిగిన ప్రాంతంలో భద్రతా బలగాలు విస్తృతంగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అడవీ ప్రాంతంలో.. మావోయి స్టుల కదలికలపై ముందస్తు సమాచారం అందుకున్న భద్రతా బలగాలు.. బుధవారం ఉదయం ప్రత్యేక తనిఖీ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. అడవుల్లో అకస్మాత్తుగా మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారని, ప్రతిగా భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఎదురుకాల్పులు గంటలపాటు కొనసాగినట్లు సమాచారం. ఎన్‌కౌంటర్ అనంతరం సంఘటనా స్థలంలో నాలుగు మృతదేహాలు లభ్యమయ్యాయని, అవన్నీ మావోయిస్టులవేనని అధికారులు తెలిపారు. మృతుల వద్ద నుంచి ఆటోమేటిక్ తుపాకులు, పలు పేలుడు పదార్థాలు, స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన వెంటనే అప్రమత్తమైన అధికారులు ఆ ప్రాంతాన్ని పూర్తిగా దిగ్బంధించారు. అటవీ ప్రాంతమంతా భద్రతా బలగాలు విస్తృతంగా కూంబింగ్ చేపడుతున్నాయి. మృతిచెందిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలు ఇంకా పూర్తిగా నిర్ధారించాల్సి ఉందని పోలీసులు చెప్పారు.

# నేటి నుంచి పుతిన్ భారత్ పర్యటన

**రెండ్రోజుల పాటు పర్యటించనున్న రష్యా అధినేత - - చుట్టూ కమాండోస్?-స్నైపర్స్, ఏఐ నిఘా**

**పుతిన్ కోసం 5 అంచెల భద్రతా వలయం రెడీ- భారత్‌కు చేరుకున్న రష్యన్ ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ టీమ్-**

**రంగంలోకి నాలుగు డజన్లకుపైగా రష్యన్ కమాండోలు- డ్రోన్లు, కెమెరాలతో నిత్యం పర్యవేక్షణ**



న్యూఢిల్లీ : అత్యంత కట్టుదిట్టమైన భద్రత కలిగిన ప్రపంచ దేశాల అధినేతల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒకరు. ఆయన రెండు రోజుల (డిసెంబరు 4, 5) పర్యటన కోసం భారత్‌కు వస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల అంశం హాట్ టాపిక్‌గా మారింది. గురువారం దిల్లీలో పుతిన్ అడుగుపెట్టనున్నారు. ఆయన చుట్టూ ఐదు అంచెల భద్రతా వలయం ఉంటుంది. లోపలి అంచెల సెక్యూరిటీ వలయంలో పూర్తిగా రష్యన్ ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ సిబ్బంది మాత్రమే ఉంటారు. బయటి అంచెల సెక్యూరిటీ వలయంలో భారత్‌కు చెందిన నేషనల్ సెక్యూరిటీ గార్డ్(ఎన్ఎస్‌జీ) కమాండోలు, దిల్లీ పోలీసులు ఉంటారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్‌పీజీ) భద్రత కల్పిస్తుంటుంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోదీ కలిసి ఉన్న టైంలో మాత్రం లోపలి అంచెల సెక్యూరిటీ వలయంలోకి ఎస్‌పీజీ కమాండోలు వస్తారు.

**రష్యన్ సెక్యూరిటీ టీమ్ ఏమేం చేస్తోంది?**

రష్యన్ ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ విభాగానికి చెందిన దాదాపు నాలుగు డజన్లకుపైగా అత్యున్నత స్థాయి భద్రతా సిబ్బంది కొన్ని రోజుల క్రితమే దిల్లీకి చేరుకున్నారు. పుతిన్ బస చేయనున్న హోటల్‌ను వారు పూర్తిగా శానిటైజ్ చేశారు. పుతిన్ సందర్శించనున్న ప్రదేశాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆయా మార్గాల్లో భద్రతా ఏర్పాట్లను, పరిశుభ్రతా చర్యలను చేపడుతున్నారు. అవసరం అనుకున్న అన్ని చోట్లలో జామర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీతో కూడిన డ్రోన్లు, ముఖ గుర్తింపు కెమెరాలతో పుతిన్ రాకపోకలు సాగించే రూట్లపై కట్టుదిట్టమైన నిఘా పెట్టారు. 'ఆరస్ సెనట్' కారులో పుతిన్ ప్రయాణించే మొత్తం రోడ్డు మార్గానికి పెద్దసంఖ్యలో స్నైపర్లు పహారా కాస్తారు. దిల్లీలో పుతిన్ అకస్మాత్తుగా సందర్శించే అవకాశమున్న ప్రాంతాల జాబితాను సైతం సిద్ధం చేసుకొని, ఆయా ఏరియాలను రష్యన్ ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ టీమ్ స్కాన్ చేస్తోంది. పుతిన్ భద్రతా ఏర్పాట్లను లైవ్‌లో క్షుణ్ణంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. పుతిన్ చుట్టూ ఐదు అంచెల భద్రతా వలయంలో ఉండే కమాండోలు అందరూ ఈ కంట్రోల్ రూమ్‌తో నిత్యం టచ్‌లో ఉంటారు. గురువారం సాయంత్రం భారత రాజధాని దిల్లీలో పుతిన్ ల్యాండ్ అయిన వెంటనే రష్యన్ ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ టీమ్ యాక్టివేట్ అవుతుంది. 5 అంచెల భద్రతా వలయం సెక్యూరిటీ మిషన్ మొదలవుతుంది.

**పుతిన్ కారు :"ఆరస్ సెనట్' విశేషాలు**

పుతిన్ సెక్యూరిటీలో మరో ప్రధానమైన అంశం 'ఆరస్ సెనట్' కారు. దీన్ని రష్యా ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ సైంటిఫిక్ రీసెర్చ్ ఆటోమొబైల్ అండ్ ఆటోమోటివ్ ఇంజిన్స్ ఇన్‌స్టిట్యూట్ (నామీ) అభివృద్ధి చేసింది. అయితే తయారుచేసింది మాత్రం రష్యా కంపెనీ ఆరస్ మోటార్స్. లగ్జరీ లిమోజిన్ రకానికి చెందిన ఈ కారును 2018 సంవత్సరం నుంచి పుతిన్ వినియోగిస్తున్నారు. పుతిన్ ఏ దేశ పర్యటనకు వెళ్తే, అక్కడికి విమానంలో 'ఆరస్ సెనట్' కారును తీసుకెళ్తుంటారు. ఒక కోటలా టాప్ క్లాస్ సెక్యూరిటీ ఫీచర్లను కలిగి ఉన్నందువల్ల ఈ కారును 'చక్రాల కోట' అని పిలుస్తుంటారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు, కీలక హోదాల్లో ఉన్నవారి కోసం అత్యంత సురక్షితమైన కార్లను తయారు చేసేందుకు 'కోర్టెజ్' పేరుతో ఒక ప్రాజెక్టును రష్యా ప్రభుత్వం చేపట్టింది. ఇందులో భాగంగానే పుతిన్ కోసం ప్రత్యేకంగా 'ఆరస్ సెనట్' కారును అభివృద్ధి చేయించారు. ఆసక్తికర విశేషం ఏమిటంటే, ఈ సంవత్సరం ప్రారంభంలో చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశం సందర్భంగా రష్యా అధ్యక్షుడితో కలిసి 'ఆరస్ సెనట్' కారులో భారత ప్రధాని మోదీ ప్రయాణించారు.

**2 రోజుల పుతిన్ పర్యటన ఇలా!**

గురువారం (డిసెంబరు 4న) సాయంత్రం దిల్లీలో పుతిన్ ల్యాండ్ అవుతారు.

ఆ వెంటనే లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారిక నివాసంలో ప్రైవేటు డిన్నర్‌కు పుతిన్ హాజరయ్యే అవకాశం ఉంది.

శుక్రవారం (డిసెంబరు 5న) ఉదయం దిల్లీలోని భారత రాష్ట్రపతి భవన్‌ను పుతిన్ సందర్శిస్తారు. అక్కడ ఆయనకు సంప్రదాయబద్ధంగా అధికారిక స్వాగతం లభిస్తుంది.

అనంతరం దిల్లీలోని హైదరాబాద్ హౌజ్‌లో పుతిన్, మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుగుతాయి.

ఆ తర్వాత పుతిన్, మోదీ కలిసి 'భారత్ మండపం'లో జరిగే భారత్-రష్యా దేశాల వ్యాపారవేత్తల సదస్సులో పాల్గొంటారు.

తదుపరిగా 'రష్యా టుడే' భారత విభాగం కార్యకలాపాలను పుతిన్, మోదీ ప్రారంభిస్తారు.

శుక్రవారం రాత్రి రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చే అధికారిక విందుకు పుతిన్ హాజరవుతారు.

# భారత్‌తో యుద్ధానికి పాక్ ఆరాటం

**ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఆధ్వర్యంలో వ్యూహాలు - ఇమ్రాన్ ఖాన్ సోదరి అలీమా ఖాన్ సంచలన వ్యాఖ్యలు - తన సోదరుడు భారత్ స్నేహం కోరుకున్నట్లు వెల్లడి**



పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ హత్యకు గురయ్యారంటూ కొద్దిరోజులుగా జోరుగా వదంతులు నడిచాయి. ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున ఆందో ళనలకు పిలుపునిచ్చారు. ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఆధ్వర్యంలో హత్య జరిగిందంటూ పుకార్లు నడిచాయి. ఉద్రిక్తతలు తలెత్తడంతో మంగళవారం కుటుంబ సభ్యులు కలిసేందుకు అధికారులు అవకాశం ఇచ్చారు. దీంతో జైల్లో చూసొచ్చాక తన సోదరుడు బాగానే ఉన్నాడని.. మానస ి కంగా వేధిస్తున్నారని సోదరి ఉజ్మా ఖానుమ్ ఆరోపిం చారు. మొత్తానికి క్షేమంగా ఉన్నట్లు సమాచారం ఇచ్చింది.

తాజాగా ఇమ్రాన్ ఖాన్ మరో సోదరి అలీమా ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసిమ్ మునీర్ భారతదేశంతో యుద్ధానికి ఆరాటపడుతున్నాడని ఆరోపించింది. అసిమ్ మునీర్ చాలా తీవ్రవాద ఇస్లామిస్ అని.. భారత దేశంతో యుద్ధం కోసం తహతహలాడాడని చెప్పుకొచ్చింది. తన సోదరుడు ఇమ్రాన్ ఖాన్ "స్వచ్ఛమైన ఉదారవాది", అని.. భారతదేశంతో స్నేహం చేయడానికి ప్రయత్నించారని తెలిపారు. ఇమ్రాన్ ఖాన్ అధికారంలో ఉన్నప్పుడు ఎల్లప్పుడూ భారతదేశంతో.. బీజేపీతో స్నేహం చేయడానికి ప్రయత్నించాడని చెప్పుకొచ్చింది. మునీర్ కారణంగానే మే నెలలో భారతదేశంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయని పేర్కొన్నారు. మునీర్ కారణంగా భారతదేశ మిత్రదేశాలు కూడా ఇబ్బంది పడుతున్నాయని వెల్లడించారు. ఇమ్రాన్ ఖాన్‌ను విడిపించడానికి పశ్చిమ దేశాలు ప్రయత్నం చేయాలని అలీమా విజ్ఞప్తి చేశారు.

**జైలులో ఇమ్రాన్ ఖాన్..**

పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ అనేక కేసుల్లో దోషిగా తేలిన తర్వాత ఆగస్టు 2023 నుంచి జైలులో ఉన్నారు. రావల్పిండి లోని అడియాలా జైలులో ఉన్నారు . గత కొన్ని రోజులుగా హత్యకు గురయ్యారంటూ పుకార్లు వచ్చాయి. నెలకు పైగా కలవడానికి కుటుంబానికి అనుమతించలేదు. ఈ నేపథ్యంలో వదంతులు వ్యాపించాయి.

**నేను బతికున్నంత వరకు**

# బెంగాల్‌ను బీజేపీ తాకలేదు..

**సర్ వ్యతిరేక బహిరంగ సభలో మమతా బెనర్జీ**



కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేసేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా "తెలివైన కుట్ర"కు తెర తీశారని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్పై సీఎం మమతా బెనర్జీ ఆరోపణలు చేశారు. ఇలాంటి ప్రయత్నాలు విజయవంతం కావని ఆమె హెచ్చరించారు. మాల్దా జిల్లాలో సర్ వ్యతిరేక బహిరంగ సభలో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఓటర్ల జాబితా ప్రక్రియ నిర్వహించడం ద్వారా బీజేపీ తన సమాధిని తానే తవ్వుకుంటోందని అన్నారు. బీజేపీ బెంగాల్‌ను స్వాధీనం చేసుకోలేదని, బెంగాల్ ప్రజలు ఆ పార్టీకి ఎప్పుడూ మద్దతు ఇవ్వరని, బెంగాల్ బీహార్ కన్నా భిన్నమని మమతా అన్నారు. తాము సర్‌ను వ్యతిరేకించడం లేదంటూనే, ఎన్నికల సమయంలో ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. బెంగాల్‌లో సర్ కారణంగా 39 మంది ప్రాణాలు కోల్పోయారని, 13 మంది ఆస్పత్రుల్లో మృత్యువుతో పోరాడుతున్నారని చెప్పింది. తాను బెంగాల్ ప్రజలకు "కాపలాదారు"ని అని చెప్పారు. బీజేపీ మత శక్తులు ప్రజల్ని విభజించడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో కేసు వేశామని, తాను బతికి ఉన్నంత వరకు బెంగాల్‌ను తాకనివ్వనని, తాను మత రాజకీయాలను అనుమతించనని మమతా బెనర్జీ అన్నారు. బీజేపీ ఒక నల్లిపురుగు లాంటిదని, వాటిని తొలగించే వరకు కొరుకుతాయని చెప్పారు. బెంగాల్ ఓటర్ల జాబితాలో ఎవరి పేర్లు తొలగించబడవని, ఎవరూ నిర్బంధ శిబిరాలకు వెళ్లరని ఆమె హామీ ఇచ్చారు.




## బిజెపి మహిళా మోర్చా నాయకులపై పోలీసుల దాడి

**ఖండించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హిందూ దేవీ దేవతలను అవమానించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, బిజెవైఎం బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో శాంతియుతంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంపై కాంగ్రెస్ ప్రభుత్వమే పోలీసులను ఉపయోగించి దాడి చేయించడం దమనకాండకు నిదర్శనం అని పేర్కొన్నారు పేర్కొన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పత్రికా ప్రకటన ప్రకటన విడుదల చేశారు.

ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే ఈ చర్యలను బిజెపి తీవ్రంగా ఖండిస్తోంది. శాంతియుత నిరసనకు వచ్చిన బిజెపి కార్యకర్తలపై పోలీసులు అనవసరంగా దూకుడుగా, దురుసుగా ప్రదర్శించారు. ముఖ్యంగా మహిళా కార్యకర్తలను తోసేయడం, లాగడం, నేలకేసి పడేయడం వంటి అనైతిక, అమానుష చర్యలు చేయడం పోలీసుల అసహనానికి, అధికార పార్టీ ఒత్తిడికి తార్కాణం. ఈ దాడిలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. మేకల శిల్పారెడ్డి గారికి గాయాలు కాగా, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ గారు పోలీసులు దాడిలో సొమ్మసిల్లిపడిపోయారు. అధికార పార్టీకి తొత్తుల్లా వ్యవహరిస్తూ పోలీసులు ప్రదర్శించిన ఈ క్రూరత్వం ప్రజాస్వామ్య విలువలను అవమానించినట్లే. కాంగ్రెస్ అరాచకాలు, అక్రమ అరెస్టులు చూసి బిజెపి భయపడదని హెచ్చరిస్తున్నట్లు ప్రకటించారు.

హిందూ దేవతలను అవమానించేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి. హిందువుల మనోభావాలను అవమానించడం, శాంతియుత నిరసనలను అడ్డుకోవడం- కాంగ్రెస్ ప్రభుత్వ అసహనం, అహంకారం, అణచివేత రాజకీయాలకు ప్రత్యక్ష రూపం. శాంతియుత నిరసనపై దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే వ్యవహారాన్ని ఆపాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది. హిందువుల గౌరవాన్ని కాపాడడం, ప్రజాస్వామ్య హక్కులను రక్షించడం కోసం బిజెపి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేస్తున్నట్లు ప్రకటనలు పేర్కొన్నారు.

## సీఎం బినామీ కంపెనీపై సిబిఐ విచారణకు హైకోర్టు ఆదేశం

**బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రేవంత్ రెడ్డి బినామీ కంపెనీకే ఎల్ఎస్ఆర్ మీద హై కోర్టు సిబిఐ విచారణకు ఆదేశించిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపించారు. బుధవారం నాడు తెలంగాణ భవన్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇదే కంపెనీ గతం లో రేవంత్ రెడ్డి కి విలువైన కారు బహుమానంగా ఇచ్చింది. త్వరలోనే రేవంత్ రెడ్డి సీఎం గా రెండేళ్లు పూర్తి చేసుకోబోతున్నారు . రెండేళ్లలో కే ఎల్ ఎస్ ఆర్ కంపెనీ కి రేవంత్ రెడ్డి ఆరు వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఇచ్చారు . కే ఎల్ ఎస్ ఆర్ కంపెనీ దివాళా తీసింది .దివాళా కంపెనీ కి ఇన్ని వేల కోట్ల కాంట్రాక్టులా ? ఇండియన్ బ్యాంక్ కూడా కే ఎల్ ఎస్ ఆర్ కు నోటీసులు ఇచ్చింది . రెండు రోజుల క్రితం హైకోర్టు కే ఎల్ ఎస్ ఆర్ అవకతవకలపై విచారణ జరపాలని సిబిఐ కి సూచించింది . తాజాగా ఎన్ సి ఎల్ ఈ టీ కోర్టు ఇద్దరు న్యాయమూర్తుల బెంచ్ కేఎల్ఎస్ఆర్ కంపెనీ ఆర్థిక లావాదేవీలను నిలిపి వేయాలని ఆదేశించింది , హై కోర్టు ,ఎన్ సి ఎల్ ఈ టీ కోర్టు ఆదేశాలు ఇంత స్పష్టంగా ఇచ్చినా కే ఎల్ ఎస్ ఆర్ కంపెనీ మీద ఎందుకంత ప్రేమ ? కోర్టుల ఆదేశాల నేపథ్యం లో కే ఎల్ ఎస్ ఆర్ కంపెనీ కి ఇచ్చిన అన్ని కాంట్రాక్టులు రద్దు చేయాలని బీ ఆర్ ఎస్ డిమాండ్ చేస్తోంది.

ఇలాంటి స్కాం లను డైవర్ట్ చేయడానికి సీఎం ,మంత్రులు అనవసర అంశాలు తెర పైకి తెస్తున్నారు . తెలంగాణ గ్రామీణ దేవతలను కూడా రేవంత్ అవమానించారు. కాంట్రాక్టులు ,కమీషన్ల గురించి ఆలోచించే రేవంత్ రెడ్డి కి గ్రామీణ దేవతల గురించి ఎలా తెలుస్తుంది ? హిల్ట్ పి పాలసి పై దమ్ముంటే సిబిఐ విచారణ చేయాలి

మెస్సీ తో సీఎం రేవంత్ ఫుట్ బాల్ ఆడటం ప్రైవేటు వ్యవహారం ..అదే ప్రధానం అయినట్టు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది . పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేసి పది రోజులు అవుతోంది .మా జగదీశ్ రెడ్డి మరుసటి రోజే స్పందిస్తే మంత్రులు ఇపుడు క్యూ కట్టి మాట్లాడటం డై వెర్షన్ రాజకీయం లో భాగమేపొంలేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడిపై ఎఫ్.ఐ.ఆర్ అయితే దాన్ని కప్పిపుచ్చుకునే యత్నం చేశారు.

ఇస్తావా చస్తావా అన్న రేవంత్ రెడ్డి మోడీ దగ్గరకు . వెళ్లి చేతులు కట్టుకున్నారు అని మన్నె కిషాంక్ అన్నారు. బీజేపీ ఎందుకు రేవంత్ రెడ్డిని కాపాడుతోందని ప్రశ్నించారు. బీజేపీ ప్రెస్ మీట్లకు మాత్రమే పరిమితం అయింది. భూముల కుంభకోణంపై బీజేపీ ఎందుకు విచారణకు ఆదేశించడం లేదు.

ఆరు వేల కోట్ల కాంట్రాక్టుపై సీబీఐ విచారణ జరపాలి. రేవంత్ రెడ్డిని కాపాడతారా లేక విచారణ చేస్తారా బీజేపీ చెప్పాలి అని మన్నె కిషాంక్ అన్నారు.

## హిల్ట్ పాలసీ లీక్‌పై సర్కార్ సీరియస్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్ ) పాలసీకి సంబంధించిన విధాన నిర్ణయం జీవో విడుదల కాకముందే దీనికి సంబంధించిన సమాచారం ప్రతిపక్షాలకు లీక్ కావడంపై ప్రభుత్వం సీరియస్ అయింది. పాలసీని తీసుకురావాలని కసరత్తు చేస్తున్న దశలోనే సమాచారం లీకై ప్రతిపక్షాలకు చేరడంపై దృష్టి సారించింది. ఈ లీకుల వ్యవహారంలో నిగ్గు తేల్చేందుకు తాజాగా ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. నవంబర్ 20 న ఫోటోషాప్ స్లైడ్స్ బయటకు వచ్చినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ మరుసటి రోజు నవంబర్ 21న హిల్ట్ పాలసీపై ప్రతిపక్ష నేత కేటీఆర్ ప్రెస్‌మీట్ పెట్టిన ప్రభుత్వ పాలసీపై విమర్శలు గుప్పించారు. అయితే నవంబర్ 22న ప్రభుత్వం జీవో విడుదల చేయగా అంతకు ముందురోజే కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించడం వెనుక సమాచార లీకుల వ్యవహారం ఉందనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ క్రమంలో ఇప్పటికే శాఖాపరమైన విచారణకు ఆదేశించిన అధికారులు తాజాగా విజిలెన్స్ విచారణకు ఆదేశించారు.

### సర్పంచ్ తొలి దశ ఎన్నికలకు గుర్తులు వచ్చేశాయ్..!

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల జోరు పెరిగింది. రాష్ట్రంలో మూడు విడతలుగా జరగనున్న పంచాయితీ ఎన్నికల్లో ఇప్పటికే రెండు దశల నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యి, ఎన్నికలకు సిద్ధం అవుతుండగా.. 11న జరిగే తొలి దశ ఎన్నికల అభ్యర్థులకు ఎన్నికల సంఘం గుర్తులు కేటాయించింది . తొలి విడత ఎన్నికల పోలింగ్ కు మరో వారమే మిగిలి ఉండగా.. ఇప్పటికే అభ్యర్థుల ప్రచారం స్పీడందుకుంది. ఇక రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తులు కూడా కేటాయించడంతో.. అభ్యర్థులు వారి గుర్తులను గుర్తుంచుకొని ఓటు వేయాలని ఓటర్లను కోరేందుకు సిద్ధం అవుతున్నారు. పార్టీలకు అతీతంగా అభ్యర్థుల స్వభావాన్ని బట్టి లెక్క తేలనున్న పంచాయితీ ఎన్నికలలో.. ఒక్క ఛాన్స్ ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని ఓటరు దేవుళ్లను కోరుతున్నారు. ఇక మూడవ దశ ఎన్నికలకు నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. మొదటి దశ, ఈనెల 11న, రెండవ దశ 14న, మూడవ దశ పోలింగ్ ఈనెల 17న జరగనుంది.

# ప్రభుత్వ ధనాన్ని సీఎం దుర్వినియోగం చేస్తున్నారు

**● తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘంకు కవిత ఫిర్యాదు**

**● పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ధనంతో ప్రచారం అని ఆరోపణ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రభుత్వ ధనంతో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం నాడు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లో తెలంగాణ ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుమిదిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ జాగృతి నుంచి డెలిగేషన్ గా తాము స్టేట్ ఎలక్షన్ కమిషన్ ను కలిశామన్నారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో సీఎం టూర్ షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి తాము అభ్యంతరం చెబుతున్నామని, అర్బన్ ఏరియాల్లో ప్రజాధనంతో మీటింగ్ పెట్టి సర్పంచ్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఓట్లు అడిగే ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదు చేశామన్నారు. సీఎం టూర్ మీద ఆంక్షలు పెట్టాలని, లేదంటే నిలిపివేయాలని మొదటి రోజే డిమాండ్ చేశామన్నారు. ఎన్నికల కమిషన్ కు లేఖ కూడా రాశామని, ఆ సందర్భంగా ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి సూచిస్తామని ఈసీ అధికారులు మాకు చెప్పారన్నారు. కానీ రెండు మూడు రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు కచ్చితంగా మొడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించే విధంగా ఉన్నాయన్నారు. ఆయన మాట్లాడిన మాటల కాపీలను ఈసీకి అందజేశామన్నారు. గతంలో సర్పంచ్ ఎన్నికల సమయంలో రాష్ట్రం మొత్తం ఎలక్షన్ కోడ్ ఉండేదన్నారు. కానీ ఆ తర్వాత మున్సిపాలిటీ పరిధిలో కోడ్ లేకుండా ఎగ్జింప్షన్ ఇచ్చారని, ఈ లూప్ హోల్స్ అడ్వంటేజ్ గా చేసుకొని సీఎం రేవంత్ రెడ్డి ఈ ఎన్నికల్లో ప్రయోజనం పొందాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వ ధనంతో మొన్న స్కూల్ పిల్లలను నింపి మీటింగ్ పెట్టారని, ఇది చాలా దారుణం అని కవిత ఆరోపించారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ఫెయిర్ అండ్ ఫ్రీ గా జరగాలంటే వెంటనే సీఎం టూర్ ని నిలిపివేయాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతామన్నారు. అదే విధంగా చాలా గ్రామాల్లో ఓటు లేకుండానే వేలం నిర్వహిస్తూ సర్పంచ్ పదవిని సొంతం చేసుకుంటున్నారని, ఇది ఏమాత్రం సరికాదన్నారు. గద్వాల్ లో కొన్ని ఊర్లలో ఆగడాలను కూడా ఈసీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నల్గొండలో బీసీ బిడ్డను నిర్బంధించి గెలవాలని చేసిన ప్రయత్నాన్ని కూడా ఈసీకి ఫిర్యాదు చేశామన్నారు. ఐతే ప్రధానంగా సీఎం టూర్ ను నిలిపివేయాలని ఈసీని కోరామన్నారు. ఐతే ఆ నిబంధనలను సీఎం ఉల్లంఘించారేమోనని ఈసీ అధికారులు భావించినా కూడా రేవంత్ రెడ్డి మాత్రం తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు మేము ఇచ్చిన ప్రూఫ్స్ తో కచ్చితంగా ఈసీ అధికారులు చర్య తీసుకోవాల్సిన అవసరముందని కవిత అన్నారు. కాంగ్రెస్ పార్టీ మీటింగ్ పెట్టుకుంటే సరే కానీ, ప్రజాధనంతో ఇలా చేయటం సరికాదన్నారు. ఎన్నికల కోడ్ రాజకీయ పార్టీలు ఎలా ఉల్లంఘిస్తాయన్న దానిపై నేను చాలా స్టడీ చేశానని, మన ముఖ్యమంత్రి గారు తన హోదాను అడ్డం పెట్టుకొని సర్పంచ్ ఎన్నికల్లో కోడ్ ఉల్లంఘిస్తున్నారు. ఈ అంశాన్ని మిగతా ప్రతిపక్షాలు కూడా సీరియస్ గా తీసుకోవాలి. ఓ పక్క ఓటు చోరీ గురించి కేంద్ర ఎన్నికల సంఘం పట్టించుకోవటం లేదని రాహుల్ గాంధీ గారు అంటారు. కానీ ఇక్కడ కూడా సీఎం కోడ్ ఉల్లంఘన చేస్తున్నారు. దాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకోవాలి. మేము ఇచ్చిన ఫిర్యాదు పై రేపు కూడా స్పందించకపోతే మళ్లీ, మళ్లీ రిప్రెజెంటేషన్ ఇస్తాం. అదే విధంగా మీడియా ద్వారా ప్రజలకు ఈ అంశాన్ని జాగృతం చేసే ప్రయత్నం చేస్తూనే ఉంటామని కల్వకుంట్ల కవిత అన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కారించాలి

**● ప్రభుత్వ నిర్లక్ష ధోరణిని నిరసిస్తూ టియుడబ్ల్యుజె 'జర్నలిస్టుల మహాధర్నా' ● ఐ ఎన్ పి ఆర్ కార్యాలయం వద్దకు తరలివచ్చిన జర్నలిస్టులు ● తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న జర్నలిస్టు ● ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ ● వెంటనే జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలి ● టీయూడబ్ల్యూజే రాష్ట్ర శాఖ అధ్యక్షులు విరహత్ అలీ**




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని పలువురు సీనియర్ జర్నలిస్టులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడాల్సి రావడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. పన్నెండేళ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యుజె - ఐజెయు) ఆధ్వర్యంలో 'జర్నలిస్టుల మహాధర్నా'ను బుధవారం హైదరాబాద్ మాసాబ్ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కార్యాలయం ఎదుట నిర్వహించారు. మహా ధర్నాకు యూనియన్ అనుబంధ సంస్థలైన తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం, మహిళా జర్నలిస్టుల విభాగం, తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల సమాఖ్యలతో పాటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్, జూబ్లీహిల్స్ హౌజింగ్ సొసైటీ, జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ, టిజిఎలు సంపూర్ణ మద్దతును ప్రకటించి మహా ధర్నాలో భాగస్వామ్యమయ్యాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు రాష్ట్ర నలుమూలల నుండి భారీగా జర్నలిస్టులు తరలివచ్చిన జర్నలిస్టుల నినాదాలతో మహానగరం రోడ్లన్నీ దద్దరిల్లాయి. రాష్ట్ర సమాచార శాఖ సంయుక్త సంచాలకులు డి.ఎస్.జగన్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. అంతకు ముందు మహాధర్నాను ఉద్దేశించి ఐజెయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఎ.మజీద్, జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, టియుడబ్ల్యుజె అద్యక్షులు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఉప ప్రధాన కార్యదర్శి కె.రాములు, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కె.సత్యనారాయణ, నగునూరి శేఖర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కె.నరహరి, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, హరీష్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, హెచ్.యు.జె అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, ఉర్దూ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్, సీనియర్ మహిళా జర్నలిస్టులు విమల, అత్తలూరి అరుణ, వాకటి మంజుల, కళ్యాణం రాజేశ్వరీ తదితరులు ప్రసంగించారు.

# భారీగా పెరగనున్న డిపాజిట్ ఛార్జీలు

**● కొత్తగా కరెంట్ కనెక్షన్లు తీసుకునే వారిపై బాదుడు ● ప్రతి కిలోవాట్కు రూ.600 కట్టాల్సిందేనంటున్న వైనం ● 5కిలోవాట్ల నుంచి 20 కిలోవాట్ల సామర్థ్యం వరకు పెంపు ● ప్రతి కిలోవాట్కు రూ. వెయ్యితో పాటు అదనంగా 2,900 ఫీజు చెల్లించాల్సిందే**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కొత్త విద్యుత్ కనెక్షన్లు తీసుకునే వారిపై బాదుడు తప్పదా.. ఔననే ఆ శాఖ చెబుతోంది. కరెంట్ కనెక్షన్ను కొత్తగా తీసుకునే వారు, విద్యుత్ లైన్ ఛార్జీల కింద ఇంతవరకు చెల్లిస్తున్న డిపాజిట్లను రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు సవరించాయి. వాటి స్థానంలో కొత్తగా సరిచేసిన డిపాజిట్ల వివరాల జాబితాను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్సీ)కి ప్రతిపాదించాయి. అందులో, ఇప్పుడు కొత్తగా కరెంట్ కనెక్షన్ కావాలనుకునేవారు కనీస కాంట్రాక్ట్ లోడ్ సామర్థ్యం అనుగుణంగా డిపాజిట్లను చెల్లించాలని డిస్కంలు స్పష్టం చేశాయి. దీని ప్రకారం, ఇకపై బహుళ అంతస్తుల భవనాలు, అపార్ట్మెంట్ల కామన్ వినియోగం కింద తీసుకునే విద్యుత్ కనెక్షన్ లోడ్ ఆధారంగా సర్వీస్ లైన్ ఛార్జీలను, అధికారులు వసూలు చేయనున్నారు.

**ఇకపై కిలోవాట్కు ఎంతంటే :** సవరించిన డిపాజిట్ ఛార్జీల ప్రకారం, ఇకపై కొత్తగా కరెంట్ కనెక్షన్ అవసరమైన వారు, కనీస కాంట్రాక్ట్ లోడ్ ఒక కిలో వాట్లోపు సామర్థ్యం వరకు కావాలనుకున్నట్లయితే, రూ.500 డిపాజిట్ ఛార్జీని చెల్లించాలి. ఒక కిలోవాట్ నుంచి 5కిలోవాట్ల వరకు అంటే 2,3,4,5 కిలోవాట్ల దాకా, ప్రతి కిలోవాట్కు రూ.600 కట్టాల్సి ఉంటుంది. ఇక రెండో విభాగంగా 5కిలోవాట్ల నుంచి 20 కిలోవాట్ల సామర్థ్యం వరకు ప్రతి కిలోవాట్కు రూ.1,000తో పాటు, అదనంగా 2,900 ఫీజును చెల్లించాలి. అయితే, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ కనెక్షన్కు ఒక కిలోవాట్కు డిపాజిట్ను రూ.వెయ్యిగా చెల్లించాలని సంస్థలు పేర్కొన్నాయి. ఈ కేటగిరీల్లో ఇలా : కరెంట్ వినియోగ సామర్థ్యాన్ని అనుసరించి వివిధ కేటగిరీలుగా విభజిస్తారు. అందులో దాదాపుగా ఇళ్లకు సంబంధించిన విద్యుత్ను కేటగిరీ-1 గా పరిగణించి, దాని ప్రకారంగానే, విద్యుత్ డిపాజిట్లు, ఛార్జీలు వసూలు చేస్తారు. వాణిజ్య అవసరాలు, విద్యుత్ దీపాలు, మంచినీటి పథకాలు వరుసగా లోటెన్షన్ (ఎల్టీ)-2,4,7 కేటగిరీలుగా ఉన్నాయి. వీటికి సంబంధించిన విద్యుత్ కనెక్షన్లకు ఇక మీదట 20 కిలోవాట్ల వరకు, ప్రతి కిలోవాట్కు రూ.1,200తో పాటు, రూ.1,000 ఫీజును కూడా చెల్లించాల్సి ఉంటుంది. విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లకు కొత్తగా, ఒక్కో కిలోవాట్కు రూ.1,200గా, అలా 19కిలోవాట్ల వరకు చెల్లించాలి. దీనికి రూ.1,000 ఫీజు అదనం. ఒకవేళ ఆ పరిమితి దాటినా, అంటే 20 నుంచి 150కిలోవాట్ల వరకు ప్రతి కిలోవాట్కు రూ.10,000 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అలాగే, కేటగిరీ-3లోని పరిశ్రమల విద్యుత్ కనెక్షన్కు 20కిలోవాట్ల వరకు, ఒక్కో కిలోవాట్కు రూ.4,000 గా సంస్థలు పేర్కొన్నాయి. ఆ పరిమితి దాటితే, ఒక్కో వాట్కు రూ.10,000 చొప్పున చెల్లించాలి.

అభ్యంతరాలుంటే ఈ గడువులోగా : సవరించిన డిపాజిట్ ఛార్జీలకు సంబంధించి ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు తెలిపేందుకు విద్యుత్ నియంత్రణ మండలి ఈ నెల 9వ తేదీ వరకు అవకాశమిచ్చింది. ఈఆర్సీ వెబ్సైట్లో సంస్థల ప్రతిపాదనలపై, ప్రజలకు అభ్యంతరాలుంటే వ్యక్తం చేయవచ్చని ఈఆర్సీ తెలిపింది. అయితే, ఇటీవలే ఆగష్టులో విద్యుత్ కనెక్షన్ల కనీస లోడ్ను టీఎస్ఎస్పీడీసీఎల్ గణనీయంగా పెంచిన విషయం తెలిసిందే. అపార్ట్మెంట్లు, ఆకాశహర్మ్యాల్లో నివసించే వారి సింగిల్ బెడ్రూమ్ ఫ్లాట్లకు 2కిలోవాట్లు, డబుల్ బెడ్రూమ్ అయితే 5కిలోవాట్లుగా, గదుల ఆధారంగా లెక్కగట్టింది.

# పెరుగుతున్న చికెన్ ధరలు

**● పంచాయితీ ఎన్నికలతో అమాంతం పెంచేసిన వ్యాపారులు ● ఓటర్లకు మద్యం, మాంసాహారం ఇవ్వక తప్పని పరిస్థితి ● ఇదే అదునుగా ఒక్క సారిగా పెంచేసిన ధరలు ● కిలో రూ. 260కి పెరిగిన వైనం .. త్వరలో మరింత పెరిగే అవకాశం ??**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలోని పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి జోరందుకుంది. నిన్న బుధవారం మొదటి విడత నామినేషన్ పత్రాల ఉపసంహరణ గడువు 3 గంటలతో ముగిసింది. బరిలో ఎవరుంటారు. ఎవరు వైదొలగుతారో సాయంత్రం వరకు తేలింది. ఇక ఫైనల్గా బరిలో నిలిచిన అభ్యర్థుల ప్రచారం ఊపందుకోనుంది. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతలో 4236 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఓటర్లతో పాటు ప్రచారంలో పాల్గొనే వారికి మద్యం,

మాంసాహారం అభ్యర్థులు రోజూ పెట్టాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో చికెన్ వ్యాపారులు ఉన్నట్టుండి మెల్లగా ధర పెంచేశారు. కిలో చికెన్ రూ. 260 : ఎన్నికల ప్రక్రియకు ముందు గ్రామాల్లో కిలో చికెన్ రూ.200 నుంచి రూ.220 వరకు ఉండేది. గత నాలుగైదు రోజులుగా రూ.260 వరకు పెరిగింది. అక్కడే చికెన్ వండిస్తే రూ.330 వరకు తీసుకుంటున్నారు. రోజూ ఎంత మంది ఓటర్లకు, ఎంత పంపిణీ చేయాలో ఎన్నికలో నిల్చునే అభ్యర్థులు లెక్కలేసుకుంటున్నారు. ఈ మేరకు మాంసం వ్యాపారులతో ముందస్తుగానే మాట్లాడుకుంటున్నారు.

ఖర్చు కోట్లలోనే : గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి అరకిలో చికెన్, కూల్ డ్రింక్స్ అందించేందుకు అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతలో ఎన్నికలు జరగనున్న పంచాయతీల్లో వేల సంఖ్యలో చికెన్ దుకాణాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో ఓటర్ల సంఖ్యను చూసి వచ్చే 8 రోజుల్లో రోజుకు ఒక్కో దుకాణంలో 100 నుంచి 400 కిలోల చికెన్ విక్రయించనున్నారు. రాష్ట్రంలో ఇలా అభ్యర్థులు రోజూ మాంసం ఖర్చులే రూ.3.50 కోట్లు భరించాల్సి ఉంటుంది. 8 రోజుల్లో రూ.25 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు కేవలం చికెన్ పైనే వ్యయం చేయనున్నారు. ఈ క్రమంలో 'చికెన్కు డిమాండ్ పెరుగుతోంది. తొలి విడత పోరు జరుగుతున్నందున మా మండలంలో రోజు వారి ఆర్డర్లు పెరిగాయి. ముఖ్యంగా అభ్యర్థుల అనుచరులు బల్క్ ఆర్డర్లు చెబుతున్నారు. డిమాండ్ ఒక్కసారిగా పెరగడంతో ధర పెరిగింది. రాబోయే రోజుల్లో ధర మరింత పెరగడం ఖాయం' అని చికెన్ షాపుల నిర్వాహకులు చెబుతున్నారు. అన్నింటికి లెక్క చెప్పాల్సిందే : ఎన్నికల్లో ప్రచారానికి అభ్యర్థులు ఇబ్బడిముబ్బడిగా ఖర్చు చేయడానికి వీలులేదు. ఎన్నికల సంఘం నిర్ణయించిన మేరకు మాత్రమే వినియోగిస్తే ఎలాంటి సమస్య ఉండదు. ఒకవేళ నిబంధనలు అతిక్రమిస్తే అధికారులు చర్యలు తీసుకుంటారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఖర్చు చేస్తున్న విషయాన్ని వ్యయ పరిశీలకులు గమనిస్తూనే ఉంటారు. ప్రచారంలో జెండాలు కనిపించినా వాటిని కూడా లెక్కలు వేస్తారు. అందువల్లే పోటీ చేస్తున్న అభ్యర్థులు ఖర్చుల విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

సర్పంచ్ అభ్యర్థులకు నిబంధనలు ఇలా..

మేజర్ గ్రామ పంచాయతీల్లో 5 వేలకు పైగా జనాభా ఉంటే సర్పంచి అభ్యర్థులు రూ.2.50 లక్షలు, వార్డు సభ్యుడు రూ.50 వేలు ఖర్చు చేయవచ్చు. 5 వేల లోపు జనాభా ఉంటే సర్పంచి అభ్యర్థులు రూ.1.50 లక్షలు, వార్డు సభ్యుడికి రూ.30 వేలకు పరిమితి ఉంది. ఎన్నికల ఫలితాలు వెలువడిన 45 రోజుల్లోగా అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎలక్షన్ అధికారులకు సమర్పించాలి. అధికారుల లెక్కలకు, అభ్యర్థులు చూపించిన ఖర్చులకు సరిపోయే విధంగా ఉండాలి. లేదంటే మూడేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా కఠినమైన నిషేధం విధిస్తారు.

ప్రచారంలో ద్విచక్ర వాహనాలకు జెండాలు కట్టుకుని వెళ్లినా కూడా అది అభ్యర్థి వ్యయం కిందికే వస్తుంది.

ప్రచారం చేసే వాహనాలకు ఎన్నికల అధికారుల వద్ద నుంచి తప్పకుండా అనుమతి ఉండాలి.

## డిసెంబర్ 10లోపు ఆర్థిక నివేదికలు సమర్పించండి

**నమోదిత గుర్తింపు లేని పార్టీలకు ఈసీ సి. సుదర్శన్ రెడ్డి ఆదేశాలు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నమోదిత గుర్తింపు లేని రాజకీయ పార్టీలు డిసెంబర్ 10లోపు తమ సహాయ నిధుల నివేదికలు, ఆడిట్ చేసిన వార్షిక ఖాతాలు, ఎన్నికల వ్యయ వివరాలు తప్పనిసరిగా సమర్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సీబీడీటీ గడువు పొడిగించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ అయ్యాయి. ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రాలకు పంపిన తాజా సమాచారంలో, రాజకీయ పార్టీల ఆర్థిక పారదర్శకత కోసం ఈ నివేదికలు సమయానికి సమర్పించాల్సిన అవసరాన్ని స్పష్టం చేసింది. సీబీడీటీ అక్టోబర్ 29న జారీ చేసిన సర్క్యులర్ (సంఖ్య 15/2025) ప్రకారం కాంట్రిబ్యూషన్ రిపోర్టుల గడువు డిసెంబర్ 10, 2025 వరకు పొడిగించబడింది. రాష్ట్రంలోని నమోదిత గుర్తింపు లేని రాజకీయ పార్టీలు తమ "పూర్తి మరియు పాక్షిక ఆర్థిక నివేదికలను" నిర్ణీత గడువులోగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయానికి సమర్పించాల్సిన అవసరం ఉందని సీఈవో సి. సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గడువు ముగిసిన వెంటనే ఈ నివేదికలను సమగ్రంగా సేకరించి, వెంటనే న్యూ ఢిల్లీలోని ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియాకు పంపనున్నట్లు ఆయన తెలిపారు.

## గ్లోబల్ స్టూడెంట్ ఇన్నోవేషన్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ 2025

**● విద్యార్థులకు టి-హబ్‌లో ఆరు నెలల సర్టిఫైడ్ ఇంటర్న్‌షిప్**

**● అధికారికంగా ప్రకటించిన ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి బుధవారం నాడు గ్లోబల్ స్టూడెంట్ ఇన్నోవేషన్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ 2025ని అధికారికంగా ప్రకటించింది. భారతీయ విద్యార్థుల కోసం రూపొందించిన ఈ కార్యక్రమం వాటికి అంతర్జాతీయ పరిజ్ఞానం, నాయకత్వ తయారీ మరియు పరిశ్రమాత్మక అనుభవాన్ని అందిస్తూ ఆరు నెలల సర్టిఫైడ్ ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థుల వృత్తిపరమైన ప్రతిభను మెరుగు పరచడానికి లక్ష్యంగా ఉంది. ప్రోగ్రామ్ ఎంపికైన విద్యార్థులు రెండు రాత్రులు, మూడు రోజుల ఇన్నోవేషన్ పర్యటనకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రయాణిస్తారు. పర్యటనలో ప్రధాన ఫ్రీ-జోన్లు, అంతర్జాతీయ వ్యాపార కేంద్రాలు, ప్రముఖ ఇన్నోవేషన్ హబ్‌లు, పెరుగుతున్న టెక్నాలజీ క్లస్టర్‌లు సందర్శించబడతాయి. ముఖ్యంగా డిసెంబర్ 12 నుంచి 15 వరకు దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించబడనున్న వరల్డ్ తెలుగు ఐటీ సదస్సులో ప్రత్యేక ప్రవేశం కలిగి, విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్నాలజీ నిపుణులు, పరిశోధకులు, స్టార్ట్-అప్ వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు మరియు పరిశ్రమ ప్రతినిధులతో ప్రత్యక్షంగా కలసి చర్చలు నిర్వహిస్తారు. యూఏఈ నుంచి హైదరాబాదుకి తిరిగి వచ్చిన తరువాత, ఎంపికైన విద్యార్థులు ఎక్స్‌పాండ్ మిడ్‌ల ఈస్ట్ మరియు టి-కన్సల్ట్ సంయుక్త మోడల్లో నిర్వహించబోయే ఆరు నెలల శక్తివంతమైన ఇంటర్న్‌షిప్‌లో చేరతారు. ఈకు టి-హబ్, హైదరాబాద్ అంగీకరిత ఆవాస స్థలం కాగా, విద్యార్థులు బిజినెస్ రీసెర్చ్, యూఏఈ మార్కెట్ అధ్యయనాలు, టెక్నాలజీ విశ్లేషణలపై ప్రాజెక్టు పనులను పరిశ్రమ మార్గదర్శకుల ఆధ్వర్యంలో పూర్తి చేస్తారు. ఇంటర్న్‌షిప్ ముగిసినపుడు అధికారిక సర్టిఫికెట్ లభిస్తుంది, ఇది విద్యార్థులవైపు విద్యాభ్యాసం, ప్లేస్‌మెంట్లు మరియు భవిష్యత్ వ్యాపార అవకాశాల కోసం కీలకబలాన్ని ఇస్తుంది. ప్రస్తావన సందర్భంగా ఎక్స్‌పాండ్ మీడిల్ ఈస్ట్ కార్యదర్శి యామిని మద్దుకూరి పేర్కొన్నారు. "గ్లోబల్ స్టూడెంట్ ఇన్నోవేషన్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ యువ భారతీయుల్ని అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వ పాత్రలకు తయారు చేయడానికి రూపొందించబడింది. దుబాయ్ పరిసరాల్లోని ఇన్నోవేషన్ వాతావరణాన్ని ప్రత్యక్షంగా అనుభవించడం మరియు తిరిగి హైదరాబాదులో ప్రాక్టికల్ ప్రాజెక్టు ద్వారా ఆ అనుభవాన్ని అమలు చేయడం విద్యార్థులకు గొప్ప ప్రతిఫలాన్ని ఇస్తుంది. డిసెంబర్ 2025 బ్యాచ్ కోసం నమోదు ప్రక్రియ ప్రస్తుతానికి ప్రారంభించింది. ఆసక్తి కలిగిన విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అధికారిక నమోదు లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపింది.

**పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు**

## తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నాయి

**జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపాటు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రంగా స్పందించారు. ఎల్బీనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ బిడ్డలు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేసిన కవిత, పవన్ కళ్యాణ్ మాత్రం ఆనాటి నుంచి ఇనాటి వరకు తెలంగాణకు వ్యతిరేకంగానే ఉన్నారని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ "తెలంగాణ నాయకుల దిష్టి కళ్లతో కోనసీమ పాడైంది" అని అనడంపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రజలు ఏనాడూ దిష్టి పెట్టలేదు. కోనసీమ మాదిరిగా తెలంగాణ కావాలనుకున్నాం. తెలంగాణ బిడ్డల మనసు చాలా గొప్పది, మేము పెద్దగా ఆలోచిస్తాం," అని ఆమె అన్నారు. తమ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అవుతున్నా, ఎప్పుడు కూడా జై తెలంగాణ, జై ఆంధ్రా అనే తాము కోరుకున్నామని, తెలంగాణ ఎంత బాగుందో ఆంధ్రా కూడా అంతే బాగుండాలని ఆకాంక్షించామని ఆమె స్పష్టం చేశారు. "ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వాలని నేను పార్లమెంట్‌లో కూడా మాట్లాడాను.

పక్కోడు బాగుంటే మా కళ్లు మండవు. పక్కోనిది గుంజుకోవాలనుకునే వాళ్లం కాదు. మేము బాగుండాలని కోరుకుంటాం కానీ, పక్కోడు చెడిపోవాలని అనుకోం. అలా అనుకొని ఉంటే తెలంగాణ ఉద్యమ స్వరూపం వేరేలా ఉండేది. మా బిడ్డలు ప్రాణాలు త్యాగం చేశారే తప్ప, ఒక్క పరాయి రాష్ట్రం వారి మీద కూడా చేయి ఎత్తలేదు," అని కవిత వివరించారు. ఆనాడు సినిమా నటుడిగా మాట్లాడారు కానీ, ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం అని, ఆయన మాటలు ఆంధ్రా ప్రజలకు ఆపాదిస్తారని కవిత హెచ్చరించారు. కనుక పవన్ కళ్యాణ్ జాగ్రత్తగా ఆలోచన చేసి మాట్లాడాలని ఆమె సూచించారు.

## కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో బాంబు కలకలం

**కుక్క కొరకటంతో బాంబు బ్లాస్ట్..!**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో బుధవారం ఉదయం బాంబు కలకలం సృష్టించింది. మొదటి ప్లాట్‌ఫామ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు ఉంచిన నల్లటి సంచిలో ఉన్న నాటు బాంబు పేలడంతో ఒక వీధి కుక్క అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. ఉదయం వేళ రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్‌ఫామ్ పక్కన రైల్వే ట్రాక్‌పై ఉంచిన నల్లటి సంచిని ఒక వీధి కుక్క ఆహారంగా భావించి తినే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలోనే ఆ సంచిలోని బాంబు భారీ శబ్దంతో పేలింది. ఈ పేలుడు ధాటికి ఆ కుక్క అక్కడికక్కడే మృతి చెందింది. రైల్వే స్టేషన్‌లో హఠాత్తుగా భారీ శబ్దం రావడంతో అక్కడున్న ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాణభయంతో వారు పరుగులు తీశారు. వెంటనే తేరుకున్న ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించారు. ప్రయాణికుల సమాచారంతో రంగంలోకి దిగిన మూడవ పట్టణ పోలీసులు, ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాంబు పేలుడుపై కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన తీవ్రత దృష్ట్యా, రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఇంకా ఏమైనా ప్రమాదకర వస్తువులు లేదా బాంబులు ఉన్నాయేమోనని పోలీసులు జాగీలాలతో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఆ ప్రాంతంలో మరో ఐదు నాటు బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ నాటు బాంబులను రైల్వే స్టేషన్‌లో ఎందుకు పెట్టారు, దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, రైల్వే స్టేషన్‌లో భద్రతను పర్యవేక్షిస్తున్నామని పోలీసులు తెలిపారు.




# సర్పంచ్‌లను ఏకగ్రీవం చేసుకోండి

● లేదంటే మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పని చేసే వారినే ఎన్నుకోండి ● హుస్నాబాద్ నియోజకవర్గంలో రూ.262 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతాం ● ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలంగాణబ్యూరో ప్రతినిధి : పదేళ్ల రాజకీయాలు పక్కన పెట్టి గ్రామాల్లో అందరూ ఏకమై సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని లేదా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మెలిసి పని చేసే వారినే సర్పంచ్?లుగా ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో రూ.262 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. మద్యానికి ఆశపడో కాళ్లలో కట్టెలు పెట్టేవారిని ఎన్నుకుంటే అది వారికి రాజకీయంగా పనికి వస్తుందేమో కానీ మీ గ్రామాభివృద్ధికి నిధులు రావన్నారు. కేంద్రంతో కొట్లాడైనా అత్యధిక నిధులు గ్రామాలకు వచ్చే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. కిరికిరి సర్పంచ్ లు వస్తే ఐదేళ్ల కాలం వృథా అవుతుందన్నారు. అలాంటి వారిని ఎన్నుకోవద్దని సూచించారు. రాష్ట్రంలో పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉంటే ఎవరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని అదే మన ప్రభుత్వం పదేళ్ల కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టి చూపించబోతున్నామని చెప్పారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, సారె పేరుతో ఇందిరమ్మ చీరలు, 200 యూనిట్ల విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయంటే మంచి ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టే జరిగాయని, మంచి ప్రభుత్వం ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో అలాగే ఓ మంచి వ్యక్తి గ్రామ సర్పంచ్ గా ఉంటే ఆ గ్రామం అలా అభివృద్ధి చెందుతుందన్నారు.

త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు: రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. హుస్నాబాద్ ప్రజల అభిమానం మరువలేనిదని ఈ ప్రాంతం నుంచే బహుజనులుదుండు కట్టి ఉద్యమించారని చెప్పారు. 2001లో ఈ ప్రాంతం నుంచే ఉద్యమం ఉవ్వెత్తున లేచిందని 2004లో కరీంనగర్ గడ్డ నుంచే సోనియా గాంధీ తెలంగాణ ఇస్తామని మాట ఇచ్చి 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు. 2023 డిసెంబర్ 3న పదేళ్ల పాలనకు చరమగీతం పాడారు. శ్రీకాంతాచారి బలిదానం జరిగింది కూడా ఇదే రోజు అన్నారు.

త్వరలోనే గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం: గత పాలకులకు గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్లలే నియోజకవర్గాలుగా కనిపించాయని వీటికి మాత్రమే నిధులు వరదలై పారాయని సీఎం విమర్శించారు. గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్లలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు అన్ని పూర్తయ్యాయి కానీ హుస్నాబాద్ నియోజకవర్గంలో గౌరెల్లి ప్రాజెక్టు ఇంకా పూర్తి



కాలేదన్నారు. త్వరలోనే గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామన్నారు. గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్?ను నిర్లక్ష్యం చేయబోమన్నారు.



# జన సందోహమైన హుస్నాబాద్...

● స్వాగతం పలికిన స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ● బహిరంగ సభలో ప్రసంగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● మూడు రంగుల జెండాలతో తరలి వచ్చిన ప్రజలు ● ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ● హుస్నాబాద్ ప్రాంతానికి ఒక ప్రత్యేకత ఉంది ● సర్దార్ సర్వాయి పాపన్న నేతృత్వంలో బహుజన రాజ్యానికి పునాదులు వేసిన గడ్డ ●తెలంగాణ రాష్ట్ర సాధనలో కరీంనగర్ ప్రజలు కీలక పాత్ర పోషించారు ● కలిసి పని చేసే వారిని ఎన్నుకోవాలి ● పదేండ్లలో 20 లక్షల ఇండ్లు కట్టిస్తాం ● 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ● పేదలకు సన్న బియ్యం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ● శ్రీకాంత చారి ఆశయ సాధనలో 60 వేల ఉద్యోగాలు

మెదక్ ఉమ్మడి జిల్లా బ్యూరో.....తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని కరీంనగర్ వేదికగా సోనియమ్మ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.బుధవారం రోజున జిల్లా పరిధిలోని హుస్నాబాద్ లో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల లో బాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అరవై ఏళ్ల కల నెరవేర్చిన సోనియమ్మను కలిసి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానం అందించి ఇక్కడికి వచ్చానని అన్నారు.మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ప్రధాని మోడీని కలిసి గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానించినట్లు చెప్పారు.డిసెంబర్ మూడు కు ఒక ప్రత్యేకత ఉందన్నారు. ఓటును ఆయుధంగా మార్చి దుర్మార్గ పాలనను అంతమొందించి ప్రజా పాలనను తీసుకొచ్చిన రోజు అని గుర్తు చేశారు.తెలంగాణ కోసం శ్రీకాంత చారి అమరుడైన రోజు అని చెప్పారు.శ్రీకాంతాచారి ఆశయ సాధనలో భాగంగా మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు.రెండున్నరేళ్లు పూర్తి చేసుకునే లోగా మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించారు.బీఆరెస్ పాలనలో లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయిందనీ ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరలేదన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే

రైతులకు రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేసి రుణ విముక్తులను చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 1 లక్ష 4 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చేశామన్నారు.రూ. 8 వేల కోట్లు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు.ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామన్నారు.లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందించామన్నారు.పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.దాదాపు 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ కె దక్కిందన్నారు.పదేళ్లు



అధికారంలో ఉన్నవాళ్లు హుస్నాబాద్ కు సాగునీరు అందించే గండిపెల్లి, గౌరెల్లి ప్రాజక్టులను పూర్తి చేయలేదని ఎద్దేవ చేశారు.గత పాలకులు ప్రచారం మొదలు పెట్టేందుకు సెంటిమెంట్ గా హుస్నాబాద్ ను ఉపయోగించుకున్నారన్నారు.గజ్వేల్,





సిద్దిపేట, సిరిసిల్లను అభివృద్ధి చేసుకున్నారు కానీ హుస్నాబాద్ ను అభివృద్ధి చేయలేదన్నారు.గత పాలకుల్లా హుస్నాబాద్ ను నిర్లక్ష్యం చేయమని హామీ ఇచ్చారు.ఎన్ని నిధులైనా ఖర్చు చేసి హుస్నాబాద్ ను అభివృద్ధి చేస్తామన్నారు.గత పదేళ్లలో బీఆరెస్ పేదలకు ఒక్క డబుల్ బెడ్రూం ఇవ్వలేదని అన్నారు.పదేళ్లు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.పదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు కట్టిస్తామన్నారు. గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు వెలుగులు నింపుతాయని అన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో మంచివాళ్లని ఎన్నుకోవాలని సూచించారు.మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పనిచేసి అభివృద్ధి గ్రామాలను అభివృద్ధి చేసే వాళ్లను సర్పంచులుగా ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,గడ్డం వివేక్ వెంకట్ స్వామి,లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం,విజయరమణ రావు,సంజయ్,నాగరాజు,కవ్వంపల్లి సత్యనారాయణ, ఠాకూర్,మాజీ రాజ్య సభ ఎంపీ హనుమంత రావు తో పాటు ప్రజా ప్రతినిధులు ,నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అగ్రనేతలు..చేతులెత్తారా..?

● జిల్లాల్లో అన్ని రాజకీయ పార్టీలకు సంస్థాగత కమిటీలు ● కాస్ట్లీ ఎన్నికలుగా పంచాయితీ ఎన్నికలు ● బీఆర్ఎస్ కార్యకర్తలకు హైకమాండ్ నుంచి దొరకని మద్దతు ● గ్రామస్థాయిలో బలంగా ఉంటే సత్తా చాటే ఛాన్స్ ● గెలిచినా .పార్టీకి ఒరిగేదేముంది అనే భావవనలో నేతల గుసగుసలు

హైదరాబాద్‌: తెలంగాణ పల్లెల్లోని జనం మాట. గులాబీ కార్యకర్తల మనసుల్లోని మాట%ా%! జనం అనుకుంటున్నట్లు..కార్యకర్తలు మాట్లాడుకుంటున్నట్లు.. పంచాయితీ ఎన్నికలను బీఆర్ఎస్ నేతలు నిజంగానే లైట్ తీసుకున్నారా..? క్యాడర్ ఉత్సాహంగా పల్లెల్లో ప్రచారం నిర్వహిస్తుంటే%ా%లీడర్లు ఎందుకు నిరుత్సాహంలో మునిగిపోయారు..?

తెలంగాణ పల్లెల్లో పంచాయితీ పోరు భీకరంగా నడుస్తోంది. ప్రతీ గ్రామంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు జోరుగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఇక కొన్ని ఊర్లలో అయితే..వేలం పాటలు పోటా పోటీగా నడుస్తున్నాయి. దీంతో ఏ పల్లె చూసినా%ా%ఏ గ్రామానికి వెళ్లినా%ా%ఎలక్షన్ ఫీవర్‌తో సందడి నెలకొంది. అయితే అధికారంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు పండగలా తమ నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కార్యకర్తలు సైతం.. సందడిగా నామినేషన్లు వేస్తున్నారు. కానీ..బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లలో మాత్రం ఆ జోష్ మిస్ అయింది. దీనికి కారణం గులాబీ అగ్రనేతలు..స్థానిక ఎన్నికలను పట్టించుకోకపోవడమే అని టాక్.

2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుంది. పార్లమెంట్ ఎన్నికలతో పాటు.. కంటోన్మెంట్, ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో సహా.. అన్నింటిలోనూ విజయం సాధించి సరిలేరు.. మాకెవ్వరూ అనే తీరులో ఉంది. ఈ క్రమంలో గ్రామ పంచాయితీ ఎన్నికలను కూడా హస్తం పార్టీ సీరియస్‌గా తీసుకుంది. ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థుల నామినేషన్లలో, ప్రచార పర్వంలో నియోజకవర్గ నేతలు పాల్గొంటూ..వారికి అండగా నిలుస్తున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీకి వచ్చేసరికి. పరిస్థితి పూర్తిభిన్నంగా కనిపిస్తుందనే చర్చ నడుస్తోందట. గ్రామాల్లో బీఆర్ఎస్ తరపున కార్యకర్తలే.. ప్యానల్ వేసి పోటీలోకి దిగుతున్నా.. వారికి హైకమాండ్ నుంచి సరైన మద్దతు దొరకడం లేదన్న ప్రచారం జరుగుతుందట.

పంచాయితీ ఎన్నికలు ప్రస్తుతం కాస్లీ ఎన్నికలుగా మారిపోయాయి. లక్షలు కుమ్మరిస్తే కానీ గెలిచే అవకాశాలు కనిపించడం లేదు. వార్డు మెంబర్ నుంచి సర్పంచ్ వరకు డబ్బు ప్రవాహం పారాల్సిందే. దీంతో గత పదేళ్లు పార్టీకి నమ్మిన బంటుగా ఉంటూ..పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన కార్యకర్తలు..అధిష్టానం నుంచి ఆర్థిక మద్దతు లభిస్తుందన్న నమ్మకంతో..స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి దిగారు. ఈ సమయంలో వారికి మద్దతుగా నిలవాల్సిన బీఆర్ఎస్ కీలక నేతలు గ్రామాల వైపే కన్నెత్తి చూడటం లేదట. గ్రామాల్లోకి వెళ్తే..సర్పంచ్ అభ్యర్థులు ఎక్కడ డబ్బులు అడుగుతారోనని అగ్రనేతలు భయపడుతున్నారని టాక్.. గులాబీ దళంలో వినిపిస్తుందట. ఇప్పుడు లక్షలు ఖర్చు పెట్టి చేసేదేముంది..? పార్టీకి ఒరిగేదేముంది..అనే భావనలో గులాబీ పెద్ద లీడర్లు ఉన్నారట. అందుకే పంచాయితీ ఎన్నికలను లైట్ తీసుకుంటున్నారనే ప్రచారం నడుస్తోంది.

రాష్ట్రస్థాయిలో బీఆర్ఎస్ దూకుడు బాగానే ఉన్నా..రూరల్ పాలిటిక్స్‌ను మాత్రం పట్టించుకోవడం లేదన్న చర్చ తెలంగాణ అంతటా జరుగుతుందట. ఎంతసేపు రాష్ట్రస్థాయిలో కాకుండా.. గ్రామాల్లో పార్టీ క్యాడర్, కిందిస్థాయి లీడర్లకు భరోసా కల్పించేలా ఏ ఒక్క కార్యక్రమాన్ని గట్టిగా చేపట్టలేకపోయారనే విమర్శలు ఉన్నాయి. జిల్లాల్లో అన్ని రాజకీయ పార్టీలకు సంస్థాగతంగా కమిటీలున్నాయి. కానీ బీఆర్ఎస్‌కు సంస్థాగత కమిటీలు లేవు. జిల్లా కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో నియమించాలని, లేకపోతే పార్టీ అనుబంధ జిల్లా అధ్యక్షులను ప్రకటించాలని ఎప్పటి నుంచో%ా%




అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను జిల్లా నాయకులు కోరినా.. వాయిదా వేస్తూ వచ్చారు. దీంతో జిల్లా స్థాయినుంచి గ్రామ స్థాయి వరకు పదవులు పొందలేక ఇంతకాలం పార్టీలో ఉన్న నేతలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారట. సంస్థాగత నిర్మాణంపై ఫోకస్ పెట్టకపోవడంతో.. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయోనని ఆందోళన పడుతున్నారట.

గ్రామస్థాయిలో పార్టీ బలంగా ఉంటేనా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ సత్తా చాటి అధికారంలోకి వస్తామని భావించినా%ా%.గులాబీ నాయకత్వం ఆ దిశగా కార్యచరణ చేయలేకపోతుందని కేడర్ చర్చించుకుంటున్నారట. ఏ పార్టీ అయినా క్షేత్రస్థాయిలో బలంగా ఉంటేనే..రాష్ట్ర స్థాయిలో ఆశించిన ఫలితాలు వస్తాయి. ఆ దిశగా కాంగ్రెస్, బీజేపీ ..తమ పార్టీల బలోపేతం కృషి చేస్తుంటే..బీఆర్ఎస్ మాత్రం..లైట్ తీసుకుంటుందని గులాబీ శ్రేణులు గుసగుసలాడుకుంటున్నారట. వరుస ఓటములతో డీలా పడిపోయిన బీఆర్ఎస్‌కు పంచాయితీ ఎన్నికల రూపంలో సత్తా చాటేందుకు అవకాశం వచ్చినా%ా%కీలక లీడర్లు పట్టించుకోవడం లేదని కేడర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని టాక్. ప్రస్తుతం ఎన్నికల ఖర్చును భరించే పరిస్థితి కార్యకర్తల్లో లేకపోయినప్పటికీ..గులాబీ పెద్దలు..కనీసం తమకు భరోసా కల్పించేందుకు కూడా ముందుకు రావడం లేదని..ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే..పార్టీ ఉనికే ప్రమాదంలో పడే అవకాశం ఉందంటున్నారట.

## క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే తెలంగాణ హిల్ట్ పాలసీ

**తప్పు పట్టిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

డిల్లీ: క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామి కవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూరు స్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధాన మా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు.

## రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి కేటీఆర్‌ది కాదు

**సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి**

హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు లేదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్నారు.

తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబం రాజకీయం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు."విలువలు లేని రాజకీయాలు మంచిది కాదు.

కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి ఇంకోసారి మాట్లాడొద్దు. కాంగ్రెస్ జాతీయ పార్టీ.. భారత రాష్ట్ర సమితి ప్రాంతీయ పార్టీ. కేటీఆర్.. ఇక్కడ రాజకీయం చేయి.. సీఎం, పీసీసీ చీఫ్, మేమంతా సిద్ధం. రాహుల్ గాంధీని విమర్శిస్తే విడిచిపెట్టను"అని జగ్గారెడ్డి అన్నారు.

# ఉప్పలపహాడ్ సర్పంచ్ ఏకగ్రీవం

● చదువుకున్న వ్యక్తికి పట్టం కట్టిన గ్రామస్థులు ● పాలకులు విజ్ఞానవంతులైతే గ్రామాభివృద్ధి మెరుగన్న ఉప్పలపహాడ్ ప్రజలు ● ఆదర్శ గ్రామంగా చేస్తానంటున్న అభ్యర్థి

హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రస్తుతం రెండో దశ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. శనివారంతో మొదటి విడత ఎన్నికలకు సంబంధించి నామినేషన్ గడువు ముగిసింది.ఇప్పటికే చాలా ప్రాంతాల్లో గ్రామాభివృద్ధికి తోడ్పేడే వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అభ్యర్థులను కరారు చేస్తున్నారు. అయితే ఈ గ్రామంలో చదువుకున్న వ్యక్తి అయితే, తమ ఊరు మరింత అభివృద్ధి సాధిస్తుందని విశ్వసించి, గ్రామస్థులు అంతా డిగ్రీ పూర్తి చేసిన ఓ యువకుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందు కోసం శనివారం అతడితో మాత్రమే నామినేషన్ దాఖలు చేయించారు.పార్టీలకతీతంగా ఐక్యమత్యంతో : యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆత్మకూరు మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామంలో ఎనిమిది వార్డులకు గానూ, 595మంది ఓటర్లున్నారు. ఇక్కడ ఎప్పటిలాగే ప్రతి ఐదేళ్లకోసారి సాధారణంగానే పంచాయతీ ఎన్నికలు జరిగేవి. ఇప్పటివరకూ అక్కడ ఏడుగురు సర్పంచులు గ్రామాన్ని పాలించి, వారి సామర్థ్యం మేరకు గ్రామాభివృద్ధికి పాటుపడ్డారు. కానీ, ఈసారి పాలించేవారు చదువుకున్నవారైతే, ఊరు ఇంకా వృద్ధి సాధిస్తుందన్న సదుద్దేశంతో గ్రామస్థులంతా పార్టీలకతీతంగా డిగ్రీ పూర్తి చేసిన చిన్నం బీరప్ప అనే యువకుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని నిర్ణయించారు. దీనికి తోడు ప్రభుత్వం అందించే పారితోషికాన్ని పలు అభివృద్ధి పనులు వినియోగించాలని భావిస్తున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చి : అభ్యర్థి చిన్నం బీరప్ప ఊరిలో ఉండి చదువు పూర్తి చేసిన తర్వాత హైదరాబాద్లో వ్యాపారం చేసేవాడు. వ్యవసాయం చేయాలన్న మక్కువతో తిరిగి స్వగ్రామానికి వచ్చాడు. తనకున్న పదెకరాల పొలంలో సేద్యం చేసేవాడు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చురుకుగా ఉంటూ, గ్రామ సమస్యలను తీర్చుతూ, ప్రజల మన్ననలు పొందుతున్నాడు. ఆదర్శగ్రామంగా



తీర్చి దిద్దుతా : గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన శాయశక్తుల గ్రామాభివృద్ధికే శ్రమిస్తానని బీరప్ప హామీ ఇస్తున్నారు. ఊర్లో ఉన్న సమస్యలను పరిష్కరించి, ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన చెబుతున్నారు. ఊరి ప్రజలంతా ఏకమై తనకు సేవ చేసే అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. గ్రామంలో ఉన్న ఎనిమిది వార్డు సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## జీహెచ్‌ఎంసీలో 27 మున్సిపాలిటీల విలీనం..

● ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం.. ● మున్సిపాలిటీల్లోని రికార్డులను స్వాధీనం చేసుకోవాలన్న జీహెచ్‌ఎంసీ కమిషనర్..




హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 27 మున్సిపాలిటీల విలీనం ప్రక్రియ వేగవంతం అయింది. ఇప్పటికే ప్రభుత్వం పంపిన ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ప్రత్యేక ఆదేశాలను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో రికార్డులను స్వాధీనం చేసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమీషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. జోనల్ కమీషనర్ పర్యవేక్షణలో డిప్యూటీ మున్సిపల్ కమీషనర్లు రికార్డ్స్ స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రత్యేకంగా రికార్డ్స్ ప్రొఫార్మ రూపొందించాలని తెలిపారు.ఇక, 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితాను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 27 మున్సిపాలిటీల సిబ్బంది వివరాలు ఇవ్వాలని సిడిఎంఏ ను జీహెచ్ఎంసీ కమిషనర్ కోరారు. గ్రేటర్ లో విలీనం అయ్యే 27 మున్సిపాలిటీలలో ఉన్న సిబ్బంది వివరాలను తక్షణమే అందించాలని పేర్కొన్నారు. సాంక్షన్డ్ స్ట్రెంత్, వర్కింగ్ స్ట్రెంత్, రెగ్యులర్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా లేఖ రాశారు. జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల ప్రక్రియ వేగవంతం చేసేందుకు అత్యవసరంగా ఈ డేటాను కోరినట్లు కమిషనర్ లేఖలో స్పష్టం చేశారు.

## మరోసారి రికార్డు ధర పలికిన కోకాపేట భూములు

**ఈసారి ఏకంగా ఎకరం ధర రూ.131 కోట్లు**



హైదరాబాద్ : హైదరాబాద్ రియల్ ఎస్టేట్ చరిత్రలోనే కోకాపేట ఫేజ్-2 లే అవుట్ భూముల వేలం సంచలనం సృష్టించింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ ప్లాట్లకు జరిగిన వేలంలో ఊహించని ధరలు పలకడంతో.. హైదరాబాద్ రియల్టీకి ఉన్న డిమాండ్ మరోసారి స్పష్టమైంది. కోకాపేట భూముల వేలం మరోసారి భారీ ధర పలికింది. ఈ రోజు జరిగిన వేలంలో ఎకరం భూమి ఏకంగా రూ.131 కోట్లు ధర సాధించింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఇది మరో మైలురాయి. ప్లాట్ నెంబర్ 19 లోని 4 ఎకరాల భూమి వేలానికి వచ్చింది. ఈ నాలుగు ఎకరాల అమ్మకం ద్వారా ప్రభుత్వానికి ఏకంగా రూ.524 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. గతంలో జరిగిన వేలంపాటలో వచ్చిన ధరల కంటే ఇది కొంచెం తక్కువ.ఈ వేలం పాటల పట్ల రియల్ ఎస్టేట్ వర్గాలు అత్యంత ఆసక్తి కనబరుస్తున్నాయి. హై-రైజ్ భవనాల నిర్మాణం, వాణిజ్య సముదాయాల ఏర్పాటుకు కోకాపేట భూములు అనుకూలం. అందుకే స్థిరాస్తి వ్యాపారులు ఈ ప్లాట్ల కొనుగోలుకు పోటీ పడ్డారు. ప్రస్తుతం ప్లాట్ నెంబర్ 20 వేలం కొనసాగుతోంది. ఈ వేలంపాటలో కూడా భారీ ధరలు నమోదయ్యే అవకాశం ఉంది. కోకాపేట భూముల ధరలు స్థిరాస్తి రంగం పటిష్టతను సూచిస్తున్నాయి. ఈ ప్రాంతం పెట్టుబడులకు స్వర్గధామంగా మారింది. నగర అభివృద్ధికి ఈ భూముల అమ్మకం గణనీయంగా దోహదపడుతుంది.ప్లాట్ నెం. 20 ఎకరం ధర ఏకంగా రూ.118 కోట్లు పలికింది. ఈ వేలంలో మొత్తం ఎనిమిది ప్లాట్లు ఉండగా, ప్రతి ప్లాటు ధర కూడా రూ.100 కోట్లకు పైగానే పలకడం విశేషం. అతి తక్కువ ధర పలికిన ప్లాట్ నెం. 10 ధర కూడా ఎకరానికి రూ. 100.75 కోట్లుగా నమోదైంది. అత్యధిక ధర పలికిన ప్లాట్ నెం. 20ని ప్రిజం ఎడ్యుటెక్ కంపెనీ దక్కించుకుంది. ఈ వేలం ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి ఏకంగా రూ.3,319 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. ఇంత భారీ ధరకు భూములు అమ్ముడవడంతో, కొనుగోలుదారులు కోకాపేట ప్రాంతాన్ని భవిష్యత్తులో ప్రధాన వాణిజ్య, నివాస కేంద్రంగా భావిస్తున్నారని అర్థమవుతోంది. ఈ ప్రాంతంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

## శ్రీకపిలేశ్వరాలయంలో ఘనంగా కృత్తికా దీపోత్సవం



తిరుపతి : తిరుపతి శ్రీ కపిలేశ్వరాలయంలో కృత్తిక నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం కృత్తికా దీపోత్సవం ఘనంగా జరిగింది. సాయంత్రం గర్భాలయంలో, ఆ తరువాత శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయ గోపురం, శ్రీ కామాక్షి అమ్మవారి ఆలయ గోపురం, ధ్వజస్తంభంపైన దీపారాధన చేశారు. ఈ సందర్భంగా ఊంజల్ మండపంలో ఆకట్టుకునేలా శివలింగం, శూలం ఆకృతిలో ప్రమిదలు వెలిగించారు.ఆ తరువాత జ్వోలాతోరణం వెలిగించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ కెపి చంద్రశేఖర్, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## రేపు డయల్ యువర్ ఈవో

తిరుమల : డయల్ యువర్ ఈవో కార్యక్రమం డిసెంబర్ 5వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో శ్రీ అనిల్కుమార్ సింఘాల్ గారికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

## రికార్డ్స్ సృష్టించిన న్యూ పోలీస్ ఈ- ఆప్షన్ వేలం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నియోపొలిస్ ఈ-ఆక్షన్‌లు రు. 3700 కోట్ల మైలురాయిని దాటి, సగటు స్థల విలువల్లో అసాధారణ వృద్ధి: హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ నియోపొలిస్ ఆక్షన్‌లలో మరో ముఖ్యమైన మైలురాయిని సాధించింది. మూడు దఫాలుగా నిర్వహించిన ఆక్షన్‌ల ద్వారా ఇప్పటివరకు కలిపి రు. 3708 కోట్ల విలువను నమోదు చేసింది. 03 డిసెంబర్ 2025న నిర్వహించిన మూడో దఫా ఆక్షన్ మొత్తం పనితీరుకు మరింత బలం చేకూర్చింది. ఈ దశలో, ప్లాట్ నెం.19ను యుల కన్స్ట్రక్షన్స్ గ్లోబస్ ఇన్ఫ్రాకాన్ ఎల్.ఎల్. పి సంస్థలు ఎకరాకు రు. 131 కోట్లు విలువతో పొందగా, తదుపరి ప్లాట్ నెం.20ను బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎకరాకు ?118 కోట్లు విలువతో విజయవంతంగా పొందింది. మూడో దఫాలో వ్యక్తిగతంగా నమోదైన విలువలు ముందటి రౌండ్లలో వచ్చిన అసాధారణ స్థాయిలతో పోల్చితే కొంచెం తక్కువగా ఉన్నప్పటికీ, మొత్తం మూడు దఫాలా వచ్చిన సమిష్టి ఫలితం అత్యంత ప్రభావవంతంగా నిలిచింది. తాజా లెక్కల ప్రకారం నియోపొలిస్ ఆక్షన్‌ల సగటు ధర ఇప్పుడు ఎకరాకు రు. 137.36 కోట్లకు పెరిగింది. ఇది 2023లోని గత నియోపొలిస్ ఆక్షన్ చక్రంతో పోల్చితే దాదాపు 87% అసాధారణ వృద్ధిని సూచిస్తూ, ఆ ప్రాంతంపై మార్కెట్ నమ్మకం వేగంగా పెరుగుతోందని స్పష్టం చేస్తోంది.

నియోపొలిస్‌లో దఫాలవారీగా విలువలు నిరంతరంగా పెరుగుతుండటంతో, డిసెంబర్ 05న నిర్వహించనున్న గోల్డెన్ మైల్ ఆక్షన్‌పై ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది. ఈ ఆక్షన్‌కు కూడా అభివృద్ధి రంగం నుంచి తీవ్ర ఆసక్తి నెలకొనే అవకాశం ఉంది.




# 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో 'రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'

## ప్రధాని మోడీని ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి

● తెలంగాణ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించే ఈ సదస్సుకు రండి ● హైదరాబాద్ నుంచి శ్రీశైలంకు నిరంతరాయ రవాణా ఉండేలా చూడండి ● మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు ఫోర్ లేన్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తాం ● టైగర్ రిజర్వ్ మీదుగా నిర్మించే రాష్ట ప్రతిపాదనలను ఆమోదించండి ● ప్రధాని మోడీకి విన్నవించిన సీఎం రేవంత్ రెడ్డి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రైజింగ్ సదస్సుకు రండి అని ప్రధాని నరేంద్రమోడీని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఆహ్వానించారు. బుధవారం నాడు ఢిల్లీలో ఈ మేరకు వారు ప్రధానికి ఆహ్వానపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీతో వారు భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం బుధవారం ఉదయం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు ప్రధానిని కలిశారు. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు కొనసాగుతున్నందున పార్లమెంట్ భవనంలోనే ప్రధానితో రేవంత్ రెడ్డి భేటీ అయి ఈనెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్?కు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సమ్మిట్ గురించి రేవంత్ ప్రధానికి వివరించారు. దాదాపు అరగంటపాటు జరిగిన భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోరైలు రెండో దశ విస్తరణకు అనుమతి, రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అలాగే హైదరాబాద్‌- బెంగళూరు- చెన్నై బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుపై విన్నవించారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్కు రావాలంటూ ప్రధాని మోడీని ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలిపారు. పార్లమెంట్లో ప్రధానితో జరిగిన ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను ప్రధానికి అందించామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంచుకున్న వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని సీఎం ప్రధానికి వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు చెప్పారు. నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్ ను గ్లోబల్ సమ్మిట్ లో ఆవిష్కరించనున్నట్లు సీఎం ప్రధానికి వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహాకారాలు అందించాలని సీఎం ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు తగిన అనుమతులు ఇవ్వాలని కోరారు. మొత్తం 162.5 కిలోమీటర్ల పొడవునా విస్తరించే ప్రతిపాదనలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అందజేసింది. రూ.43,848 వేల కోట్ల అంచనా వ్యయమయ్యే ఈ ప్రాజెక్టును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్గా చేపట్టేందుకు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్ ఆమోదంతో పాటు ఫైనాన్సియల్ అప్రూవల్ ఇవ్వాలని, దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్ట్ వరకు 12 లేన్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే, హైదరాబాద్ నుంచి బెంగుళూరు హై స్పీడ్ కారిడార్ ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే నిర్మాణం చేపట్టేలా కేంద్రం ప్రత్యేక చోరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నిరంతరాయంగా రవాణా సదుపాయం ఉండేలా టైగర్ రిజర్వ్ మీదుగా మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు ఫోర్ లేన్ ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదనలను ఆమోదించాలని సీఎం ప్రధానికి వినతిపత్రం అందించారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్కు ప్రధాని మోడీ రావాలన్నదే తమ అభిమతం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంచుకున్న వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా .. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని సీఎం ప్రధానికి వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు చెప్పారు. నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్ ను గ్లోబల్ సమ్మిట్ లో ఆవిష్కరించనున్నట్లు సీఎం ప్రధానికి వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహాకారాలు అందించాలని సీఎం ప్రధానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు తగిన అనుమతులు ఇవ్వాలని కోరారు. మొత్తం 162.5 కిలోమీటర్ల పొడవునా విస్తరించే ప్రతిపాదనలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అందజేసింది. రూ.43,848 వేల కోట్ల అంచనా వ్యయమయ్యే ఈ ప్రాజెక్టును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్గా చేపట్టేందుకు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్ ఆమోదంతో పాటు ఫైనాన్సియల్ అప్రూవల్ ఇవ్వాలని, దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్ట్ వరకు 12 లేన్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే, హైదరాబాద్ నుంచి బెంగుళూరు హై స్పీడ్ కారిడార్ ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్వే నిర్మాణం చేపట్టేలా కేంద్రం ప్రత్యేక చోరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. హైదరా బాద్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నిరంతరాయంగా రవాణా సదుపాయం ఉండేలా టైగర్ రిజర్వ్ మీదుగా మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు ఫోర్ లేన్ ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదనలను ఆమోదించాలని ప్రధానికి సీఎం వినతిపత్రం అందించారు.

**రాహుల్, ఖర్గేకు కూడా సీఎం ఆహ్వానం.. :** ప్రధానితో భేటీకి ముందు కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్?ను ముఖ్యమంత్రి కలిసి గ్లోబల్ సమ్మిట్?కు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా సమ్మిట్?లో ఆవిష్కరించనున్న విజన్ డాక్యుమెంట్ గురించి ఆయనకు వివరించారు. ప్రధానితో భేటీ అనంతరం కేంద్రమంత్రులు రాజ్ నాథ్ సింగ్, నిర్మాలా సీతారామన్‌తో సీఎం భేటీ అయి సమ్మిట్‌కు రావాలని కోరారు. ఈ భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్‌రెడ్డి, సురేశ్ షెట్కార్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీకృష్ణ, అనిల్‌కుమార్ యాదవ్ ఉన్నారు. అలాగే ఏఐసీసీ చీఫ్ ఖర్గేతోపాటు లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీని సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. ఇవాళ ఉదయం పార్లమెంట్ భవనంలోనే వీరితో భేటీ అయి గ్లోబల్ సమ్మిట్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు.

**ప్రముఖులకు సీఎం రేవంత్ ఆహ్వానం**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిచే ఈ సమ్మిట్‌కు రావాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఢిల్లీలో పలువురు ప్రముఖులను ఆహ్వానించారు. బుధవారం నాడు ఈ మేరకు ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తో పాటు ఎంపీ ప్రియాంక గాంధీని కూడా ఆయన ఆహ్వానించారు. వీరితో పాటు పార్లమెంట్ లో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించిన లక్ష్యాలను కేంద్ర మంత్రులకు సీఎం వివరిస్తూ..హైదరాబాద్లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించి.. ఆహ్వాన పత్రికను అందించారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీలు, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ భేటీలో ఉన్నారు.

## కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను రెండేళ్లలో పునర్నిర్మించాం

● 2. 29 కోట్ల సర్వే నెంబర్లకు భూధార్ నెంబర్ కేటాయింపునకు చర్యలు
● 373 నక్షా గ్రామాల్లో రీసర్వేకు సన్నాహాలు ● వచ్చే జనవరి నాటికి మూడు శాఖల సమాచారంతో ప్రత్యేక యాప్
● అక్రమాలపై రెండు జిల్లాలో సాగుతున్న ఫోరెన్సిక్ ఆడిట్ ● భూ సమస్యలపై త్వరలో ట్రిబ్యునల్స్ ఏర్పాటు
● ఒకే గొడుగు కిందకు ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ ● రాష్ట రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో రెండేళ్లలో రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలో ప్రజల సౌలభ్యం కోసం విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో పాత్రికేయుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు వచ్చే ఏడాది జనవరి నెలాఖరుకల్లా రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల సమాచారంతో కూడిన సింగిల్ పేజీ డిజిటలైజేషన్‌ను అందుబాలులోకి తీసుకువస్తామని ,ధరణి పోర్టల్ ద్వారా వచ్చిన యాప్‌ను పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఎన్‌ఐసీ తగు కసరత్తు చేస్తోందని వివరించారు. రాష్ట్రంలో నక్షాలు లేని 413 గ్రామాల్లో సరిహద్దుల, భూధార్ నెంబర్ల కేటాయింపు వంటి ప్రధాన అంశాలతో కూడిన సౌకర్యాలు కల్పించేందుకు ప్రయోగాత్మకంగా ఐదు గ్రామాలను ఎంపిక చేసి పని పూర్తి చేశామని , ఈ ఐదు గ్రామాలకు భూదార్ కార్డులు సిద్దంగా ఉన్నాయని తెలిపారు. మిగిలిన 408 గ్రామాల్లో పట్టణ ప్రాంతాలు మినహా 373 గ్రామాల్లో రెండవ విడత కింద సర్వే నిర్వహిస్తామన్నారు. మూడవ విడతగా అన్నిజిల్లాల్లోనూ జిల్లాకు 70 గ్రామాలను ఎంపిక చేసి భూదార్ కార్డులు అందిస్తామని తెలిపారు.

రాష్ట్రంలో ఇంతవరకు భూ సమస్యలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులలో అర్హత కలిగిన వాటిని జనవరి నెలాఖరు కల్లా పరిష్కరిస్తామని, ఆ తర్వాత ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాం నుంచి చోటుచేసుకున్న అక్రమాలను వెలికితీసేందుకు గాను ఇంతవరకు రెండు జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ జరుగుతోందని, వాటి ఫలితాలను గమనించి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి అక్రమార్కుల భరతం పడతామన్నారు. గడచిన పది సంవత్సరాలలో ఆనాటి పాలకుల స్వార్ధపూరిత నిర్ణయాల వల్ల విధ్వంసమైన , కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మార్గదర్శకంలో రెండేళ్లలో సామాన్యులకు రెవెన్యూ సేవలను చేరువ చేశామని తెలిపారు. భూ హక్కుల నుంచి రిజిస్ట్రేషన్ల వరకు ప్రతి పౌరుడికి మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ధరణీ దరఖాస్తులకు మోక్షం కల్పించాం. అధికారం చేపట్టిననాటికి 2.45 లక్షల ధరణీ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ తర్వాత మరో నాలుగు లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటినీ పరిష్కరించి ప్రజల సంతృప్తికి తొలి అడుగు వేశాం.ధరణి పోర్టల్ బాధ్యతలను ప్రభుత్వ సంస్థలకు అప్పగిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ధరణి పోర్టల్ నిర్వహణను టెరాసిస్ అనే విదేశీ సంస్థ నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్‌ఐసికి అప్పగించడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణ రైతుల కోటీ 56 లక్షల ఎకరాల భూమి వివరాలు ఇప్పుడు సురక్షితమైన స్వదేశీ సంస్థ పరిధిలోకి వచ్చాయి. రాష్ట్రంలో రెవెన్యూ సేవలను సరలీకృతం చేయడం, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు దశల వారీగా భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలపై దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు మూడు విడతలుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించగా దాదాపు 9 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. వీరందరికీ నోటీసులు జారీ చేసి దరఖాస్తులు పరిష్కరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి వస్తే గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్దరిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని 10,954 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్ వారీగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకునే ప్రక్రియలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టులను భర్తీకి చర్యలు చేపట్టడంతోపాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చాం. భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తున్నాం. ఇప్పటికే దాదాపు నాలుగు వేల మందికి శిక్షణ ఇచ్చి లైసెన్స్‌లు జారీ చేశాం. డిసెంబర్ నెల నుంచి మరో మూడు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి గంటల తరబడి చెట్లకింద నిరీక్షించే పరిస్థితికి స్లాట్ బుకింగ్ ద్వారా తెరదించాం. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మూడు దశల్లో ఈ స్లాట్ బుకింగ్‌ను ప్రవేశపెట్టడమేగాక ఆధార్ –ఈ సంతకం కూడా అమలు చేసి ప్రజల డబ్బు, సమయం ఆదా చేశాం. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా కార్పొరేట్ స్థాయిలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా నిర్మించాలని నిర్ణయించాం. హిల్ట్ పాలసీపై స్పందిస్తూ నోరుందని ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ఆనాడు ప్రభుత్వంలో ఎమ్ ఎ యూ డీ మంత్రిగా ఆయనకు నచ్చిన వారికి ముడుపులు చెల్లించిన వారికి ల్యాండ్ కన్వర్షన్ చేశారు. వారికి అవసరమైన ప్రాంతాలను రెసిడెన్షియల్ ప్రాంతాలుగా మార్చారు. మేం అలా చేయలేదు. పారదర్శకంగా క్యాబినెట్ తీర్మానం చేశాం. ఆనాడు కన్వర్షన్ చేసిన ల్యాండ్ వివరాల చిట్టాను విప్పుతామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, ప్రధాని భేటీలో బీసీల ప్రస్తావన ఏది?

● బీసీ రిజర్వేషన్లపై సీఎంకు ఉన్న చిత్తశుద్ధిని శంకిస్తున్నాము
● బీసీ రిజర్వేషన్లపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న మోసాన్ని బీసీ సమాజం గమనిస్తుంది ● ప్రధాని మోడీ, రాహుల్ గాంధీలతో బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదించాలని సీఎం ఎందుకు చర్చించలేదు?
● బీసీ జేపీసీ రాష్ట చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీ నీ, అలాగే ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ తో భేటీ అయ్యారని, కానీ ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించాలని వారితో సీఎం ఎందుకు చర్చించలేదని బీసీ జేపీసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వమే అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం ఆమోదించి రాష్ట్రపతి గవర్నర్లకు పంపించినట్టుగానే ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు నడుస్తున్నందున ఈ సమయంలోనే బీసీ రిజర్వేషన్లపై ఒత్తిడి పెంచాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నప్పటికీ ఆ బాధ్యతను నిర్వర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం నకు చిత్తశుద్ధి లేదనడానికి ఈరోజు ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ జరిపినప్పటికీ ప్రధానికి ఇచ్చిన వినతి పత్రంలో కనీసం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఈ పార్లమెంటు సమాచారం ఆమోదించాలని ప్రధానమంత్రి కి విన్నవించకపోవడం అత్యంత దుర్మార్గమని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అడగాల్సిన, నిలదీయాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి, కనీసం ప్రధాని వద్ద ప్రస్తావనే తీసుకురాలేదని, రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో కూడా పార్లమెంటు ను స్తంభింపచేయాలని, బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ అమలు కోసం పార్లమెంటులో పోరాటం చేయాలని రాహుల్ గాంధీతో కూడా సీఎం మాట్లాడకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క బుద్ధి కుక్క తోక వంకర అన్న చందంగా ఉందని, బిజెపితో కాంగ్రెస్ చీకటి ఒప్పందం మూలంగా, అలాగే ఆ పార్టీ లోపకాయికరణతో నే బీసీ రిజర్వేషన్లపై బిజెపిని నిలదీయడం లేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ బిజెపిల కపటనాటకాన్ని బీసీ సమాజం గమనిస్తుందని, బీసీలపై వారు సాగిస్తున్న కుట్రలను ఎప్పటికప్పుడు బీసీ సమాజం ఎండగట్టి బీసీ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## రిజర్వేషన్ల సవరణకు ఆదేశాలిస్తే తీవ్ర పరిణామాలు

● ఎన్నికల పిటిషన్లపై పూర్తి స్థాయి డాక్యుమెంట్లు పరిశీలించిన తర్వాతే విచారణ
● దాఖలైన పిటిషన్లపై పూర్తి స్థాయి దస్త్రాలను సమర్పించాలని సీజే ధర్మాసనం ఆదేశాలు
● పంచాయతీ ఎన్నికల పిటిషన్లపై హైకోర్టు సింగిల్ జడ్జి ఉత్తర్వులు



హైదరాబాద్ : పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై పూర్తి స్థాయి దస్త్రాలను సమర్పించాలని సీజే ధర్మాసనం పిటీషనర్ల న్యాయవాదులను ఆదేశించింది. ఆ తర్వాతే విచారణ చేపడతామని పేర్కొంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు సర్పంచ్ పదవుల్లో రిజర్వేషన్లు కేటాయించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటీషన్లు దాఖలయ్యాయి. వాటిపై జస్టిస్ టి. మాధవీదేవి మంగళవారం విచారణ చేపట్టారు. అనంతరం ఈ పిటిషన్లను డివిజన్ బెంచ్ ముందు ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం : ఎస్సీ, ఎస్టీ జనాభా తక్కువ ఉన్నచోట, లేని చోట కూడా ఆయా కులాల వాళ్లకు రిజర్వేషన్లు కేటాయించారని, మరికొన్ని చోట్ల పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా లేనప్పటికీ రిజర్వేషన్ కేటాయించారని న్యాయమూర్తి పేర్కొన్నారు. అయితే వాటిని సవరించి తాజా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది వాదనలు వినిపిస్తూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ ఎస్టీ, ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించిందన్నారు. డివిజన్ బెంచ్ తగిన నిర్ణయం తీసుకోవాలి : పిటిషన్దార్లు కోరినట్లు పంచాయతీలను ఇతరులకు రిజర్వు చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేస్తే అవి రోస్టర్ ప్రకారం కేటాయించిన రిజర్వేషన్లపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో పాటు విస్తృత పరిణామాలకు దారి తీస్తుందని చెప్పారు. అందువల్ల పంచాయతీల ఎన్నికలపై డివిజన్ బెంచ్ తగిన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని న్యాయమూర్తి చెప్పారు. పిటిషన్లను డివిజన్ బెంచ్ ముందుంచాలంటూ రిజిస్ట్రీని ఆదేశించారు. ఈ నేపథ్యంలో పిటిషన్లను విచారించాల్సిందిగా రిజిస్ట్రి ఇవాళ హైకోర్టు ప్రారంభంలోనే కోరారు. పరిశీలించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ పూర్తి స్థాయి డాక్యుమెంట్లు పరిశీలించిన తర్వాతే విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. ఈ మేరకు డాక్యుమెంట్లు అందించాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను సీజే ధర్మాసనం ఈనెల 29కి వాయిదా వేసింది.వరంగల్ జిల్లా కేసముద్రం మండలం మహమూద్‌పట్నం గ్రామంలో కేవలం ఆరుగురు ఎస్టీ ఓటర్లు ఉండగా సర్పంచ్, రెండు వార్డు స్థానాలను ఎస్టీలకు రిజర్వు చేశారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం తక్కలపల్లిలో ఎస్టీ ఓటర్లు 8 మంది ఉండగా సర్పంచ్ స్థానాన్ని ఎస్టీలకు రిజర్వు చేశారు. వరంగల్ జిల్లా సంగెం మండలం వంజరపల్లిలో ఎస్టీ ఓటరు ఒక్కరూ లేరు. అయినా సర్పంచ్‌తోపాటు మూడు వార్డు మెంబరు స్థానాలను ఎస్టీలకు రిజర్వు చేశారు. నల్గొండ జిల్లా అనుముల మండలం శివాలయం పేరూరు గ్రామంలో ఎస్టీలే లేరు. అయినా కూడా సర్పంచ్‌తోపాటు 4 వార్డు మెంబర్లను ఎస్టీలకు కేటాయించారు.వరంగల్ జిల్లా సంగెం మండలం ఆశలపల్లిలో సర్పంచ్, రెండు వార్డు మెంబరు స్థానాలు ఎస్సీలకు రిజర్వు చేశారు.ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం భట్‌పల్లిలో సర్పంచ్, 6 వార్డు మెంబరు స్థానాలను 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్టీలకు కేటాయించారు.పంచాయతీ పోరులో తొలిదశ ఎన్నికలు ఈ నెల 11న, రెండో దశ ఈనెల 14న, చివరి దశ పోరు 17న జరగనున్నాయి.

## మరో పదేళ్లు అధికారంలో ఉంటాం

● నార్త్ ఇండియాలో తనను పాపులర్ చేస్తున్నందుకు థ్యాంక్స్
● తన వ్యాఖ్యలను ఎడిట్ చేసి విపక్షాలు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నాయి
● సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాబోయే మరో పదేళ్ల పాటు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. నార్త్ ఇండియా లో తనను పాపులర్ చేస్తున్నందుకు థ్యాంక్స్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఢిల్లీ లో అక్కడి మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ప్రధాని, పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నిన్న హిందూ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. డీసీసీల అంతర్గత సమావేశంలో తాను మాట్లాడిన స్పీచ్‌ను ఎడిట్ చేసి సోషల్ మీడియాలో విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ విధంగా తనను ఉత్తర భారతదేశంలో పాపులర్ చేస్తున్నందుకు సంతోషిస్తున్నా అంటూ కామెంట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కూడా హిందూ సమాజం లాంటిదే అని చెప్పేందుకు తాను ప్రయత్నం చేశానని అన్నారు. పార్టీలో సంస్థాగతంగా తీసుకు రావాల్సిన మార్పులు, స్థానిక ఎన్నికల వేళ వ్యవహరించాల్సిన తీరుపై డీసీసీల సమావేశంలో తాను మాట్లాడినట్లుగా వివరణ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయినా వారి తీరులో మార్పు రాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించి..ఢిల్లీలో పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రికను అందించామన్నారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీలు, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ భేటీలో ఉన్నారు.

### పీయూష్ గోయల్‌ను ఆహ్వానించిన డిప్యూటీ సీఎం భట్టి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో భాగంగా ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు హాజరుకావాలని కేంద్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు..పార్లమెంట్ లో కేంద్ర మంత్రిని డిప్యూటీ సీఎం కలిశారు. ఈ సందర్భంగా సమ్మిట్ లో ఆవిష్కరించనున్న విజన్ డాక్యుమెంట్ గురించి కేంద్ర మంత్రికి డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెంట ఎంపీలు డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్ రెడ్డి, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీ కృష్ణ, అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు.

### కొండా సురేఖతో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు భేటీ

పలు కీలక అంశాలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్ళిన మంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు బుధవారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో గల ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని ఆయన శాలువా, స్వామివారి ప్రసాదంతో సత్కరించారు. అనంతరం మంత్రి సురేఖ, టీటీడీ చైర్మన్ ను కూడా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహా స్వామి వారి ప్రతిమను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పలు దేవాలయాల నిర్మాణానికి టీటీడీ చేస్తున్న చర్యలు, ప్రత్యేకించి దళిత కాలనీల్లో నిర్మిస్తున్న హిందూ దేవాలయాల గురించి ప్రస్తావించారు. ఈ నిర్మాణాలు మంథని, కొడంగల్, ఖమ్మం ప్రాంతాల్లో చేపడుతున్నట్టు మంత్రికి స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొండ ప్రాంతాల్లోని దేవాలయాల్లో రోప్‌వే నిర్మాణ పనులు చేపట్టడానికి టీటీడీ నుంచి నిధులు కేటాయించేందుకు సాయం చేయాలని మంత్రి కొండా సురేఖ, టీటీడీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్ళారు. ఇందులో ప్రముఖంగా వికారాబాద్ జిల్లాలోని పరిగిలో గల పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, హన్మకొండలోని పద్మాక్షి అమ్మవారి టెంపుల్, వరంగల్ జిల్లాలోని గోవింద రాజుల ఆలయంలో రోప్ వే నిర్మాణం అవసరం ఉందని ఆయనకు ప్రత్యేకంగా గుర్తు చేశారు. ఈ ఆలయాలకు ఎంతో చారిత్రకత ఉందని... వీటి దర్శనానికి దివ్యాంగులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. దాంతోపాటు, రాష్ట్రంలోని ముఖ్యమైన ఆలయాల్లో భజన మందిరాలు నిర్మించుకునేందుకు టీటీడీలోని శ్రీవాని ట్రస్టు నిధులు గతంలో ఇచ్చేవారని... ఈ మధ్య కాలంలో వాటిని నిలిపివేశారని... అయితే, వీటి మళ్ళీ ఇవ్వాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి సురేఖ కొండా సురేఖ, టీటీడీ చైర్మన్ ను కోరారు. ఈ ట్రస్టు ద్వారా రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు ఆర్థిక సాయం అందుతుందని గుర్తు చేయగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

# సినిమా

# 'ఆంధ్ర కింగ్ తాలూకా' కు ఆడియన్స్ అదిరే రెస్పాన్స్ - రామ్ పోతినేని



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని లేటెస్ట్ బ్లాక్ బస్టర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషించారు. ఈ చిత్రం నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలై బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా థాంక్ యూ మీట్ ని నిర్వహించారు.

హీరో రామ్ పోతినేని మాట్లాడుతూ... రివ్యూవర్స్ కి థాంక్స్ చెప్పాలి. చాలా ఏళ్ల తర్వాత చాలా మంచి పాజిటివ్ రివ్యూస్ వచ్చాయి. సినిమా మీ అందరికీ నచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇది చాలా బ్యూటిఫుల్ సినిమా. ఎక్కువ మంది జనాలు చూడాలనే మైండ్ సెట్ తోనే తీసాం. కొన్ని పరిస్థితుల వల్ల నవంబర్ ఎండ్ లో రిలీజ్ చేయాల్సి వచ్చింది. అయితే మాకు ఆడియన్స్ మీద పూర్తి నమ్మకం ఉంది. ఎప్పుడు చేయనంతగా సినిమాని ప్రమోట్ చేశాం. ఎందుకంటే నాకు అంత పర్సనల్ కలెక్షన్ ఉంది, ఇప్పటివరకు చాలా ఎమోషన్స్ చూసాం. కానీ స్టార్ అండ్ ఫ్యాన్ కు మధ్య ఉన్న ఎమోషన్ చెబుతూ, హ్యూమన్ ఎమోషన్ కూడా టచ్ చేసిన సినిమా ఇది. ఇలాంటి ఎమోషన్ ప్రపంచంలో ఎక్కడా లేదు. మన తెలుగు సినిమాకే సొంతం. ఒక సినిమా చేస్తున్నప్పుడు హిట్టా ఫ్లాపా అనేది అనే భయమేస్తుంది. కానీ ఈ సినిమా చేసినప్పుడు మాత్రం ఇది మంచి సినిమా అని వెంటనే తెలుసుకుంటారా కొంచెం లేటుగా తెలుసుకుంటారా అనేది చూడాలని అనిపించింది. రెగ్యులర్ కమర్షియల్ సినిమా లాగా మొదటి రోజే కొట్టేయాలనే ప్లానింగ్ లో లేము. ఫస్ట్ వీక్ స్లోగా ఉంటుంది, నెమ్మది నెమ్మదిగా పిక్ అప్ అవుతుందని నమ్మకంతో తీసిన సినిమా. ఈ సినిమాని మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆడియన్స్ నుంచే రెస్పాన్స్ వస్తుంది. టిఎఫ్ఐ ఫెయిల్ అయ్యిందనే మాట కూడా వినిపిస్తుంది. కానీ నేను నమ్మేదేంటంటే టిఎఫ్ఐ ఎప్పుడు కూడా ఫెయిల్ అవ్వదు. మనం సినిమా లవర్స్ మంచి సినిమాకి గుర్తింపు వస్తూనే ఉంటుంది. సినిమా పదిమంది చూస్తే 9 మందికి నచ్చింది. అన్ సీజన్ వల్ల పదిమంది చూశారు. ఈ సినిమాకి లాంగ్ రన్ ఉంటుంది అని నమ్ముతున్నా. 100 మంది చూస్తే 90మందికి నచ్చుతుందని నమ్మకంతో ఉన్నాం. నవంబర్ అయిపోయింది. ఎక్కువ మందికి ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని మా ఉద్దేశం. మరింత మంది వచ్చి సినిమా చూడాలని కోరుకుంటున్నాం. ఒక హానెస్ట్ సినిమా తీయడానికి ధైర్యాన్ని ఇచ్చిన సినిమా ఇది. వివేక్ మర్విన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాలో అండర్ కరెంట్ గా అద్భుతమైన మెసేజ్ ఉంది మంచి స్ఫూర్తితో బయటికి వచ్చే కంటెంట్ ఉంది. పదిమందిలో తొమ్మిది మంది అది ఫీలయ్యారు. నాకు సినిమా గురించి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తూనే ఉంది. చాలా మెసేజ్లు వచ్చాయి మహేష్ హానెస్ట్ ఫిలిం మేకర్. తెలుగు సినిమాకి మహేష్ లాంటి ఫిలిం మేకర్స్ కావాలి. భాగ్యశ్రీ గ్లామర్ గా కనిపిస్తూనే అద్భుతమైన పర్ఫామెన్స్ ఇస్తుంది. ప్రమోషన్స్ లో కూడా చాలా సపోర్ట్ చేసింది. ఆంధ్ర కింగ్ తాలూకా మనసుకు చాలా దగ్గరైన సినిమా. సెకండ్ వీక్ అద్భుతంగా ఉండబోతుంది. ఇంకా ఎక్కువ మంది సినిమా చూసి ఒక మంచి అనుభూతిని పొందుతారని నమ్మకం ఉంది. తెలుగు సినిమా లవర్స్ అందరు కూడా ఈ సినిమాకి వచ్చి ఈ ఎమోషన్ ని ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను.



స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ "వా వాతియార్" తెలుగు ప్రేక్షకుల ముందుకు "అన్నగారు వస్తారు" టైటిల్ తో రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా రిలీజ్ డేట్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. "అన్నగారు వస్తారు" సినిమాను ఈ నెల 12న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రాన్ని

## 'అన్నగారు' లిరికల్ సాంగ్

ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్ లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. "అన్నగారు వస్తారు" రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ తో పాటు ఈ చిత్రం నుంచి 'అన్నగారు' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్‌ను సంతోష్ నారాయణన్ ఛాట్ బస్టర్ ట్యూన్ తో కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించారు. ఎస్.పి. అభిషేక్, హరిప్రియ ఎనర్జిటిక్ గా పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే - 'అన్నగారు, అన్నగారు..ఆల్రెడీ నే రిచ్ కిడ్డు, పాన్ ఇండియా మూవీ ప్లాన్ చేశా, రాజమౌళికి ఫోన్ చేసి నా మీద బయోపిక్ ఒకటి తీయమంటున్న..' అంటూ కలర్ ఫుల్ మేకింగ్‌తో ఆకట్టుకుంటోందీ పాట. రీసెంట్‌గా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి రిలీజ్ చేసిన "అన్నగారు వస్తారు" సినిమా టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ప్రమోషనల్ కంటెంట్ కు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే ఈ సినిమా హీరో కార్తి కెరీర్‌లో మరో బ్లాక్ బస్టర్ అవుతుందనే ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.

## డిసెంబర్ 12న ఘంటసాల బయోపిక్

తెలుగు సినిమా తొలితరం నేపథ్యగాయకులలో ఒకరు, దిగ్గజ సంగీత దర్శకుడు, తన విలక్షణమైన బాణీలతో కోట్లాది మంది ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న ఘంటసాల బయోపిక్ రూపొందించారు దర్శకుడు సి.హెచ్. రామారావు. ఘంటసాల జీవితాన్ని ఆధారంగా చేసుకుని, ఆయన లైఫ్ లోని విభిన్న ఘట్టాలను ఈ సినిమాలో కళ్ళకు కట్టినట్లు చూపించి కేవలం ప్రివ్యూ షోలతోనే ప్రేక్షకుల చేత ఔరా అనిపించారు. ఈ జీవిత చరిత్రాత్మక చిత్రం ఆదిలోనే ఘనమైన స్పందనను పొందుతోంది. ఘంటసాల గారి వీరాభిమానుల కోరిక మేరకు



లండన్, సింగపూర్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాల్లో ప్రత్యేక ప్రీవ్యూ షోలు నిర్వహించగా.. అక్కడి భారతీయులు ఈ చిత్రాన్ని చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "ఘంటసాల గారి గాత్రం, గౌరవం, మహిమను మరోసారి అనుభవించే అవకాశం ఇచ్చింది" అని వాళ్లంతా అక్కడి మీడియాకు వెల్లడించారు. లెజెండ్ ఘంటసాల బయోపిక్ ఇంత గ్రాండ్ గా, ప్రతి ఒక్కరికీ చేరువయ్యేలా చేసిన దర్శకుడు సి.హెచ్. రామారావు ప్రతిభను అంతా మెచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమాను తెలుగు ప్రేక్షకుల కోసం, వరల్డ్ వైడ్ ఆడియన్స్ కోసం డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సిద్ధం చేశారు మేకర్స్. అదేవిధంగా విడుదలకు ముందు గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించబోతున్నారు. ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. ఘంటసాల అమరగానాన్ని, ఆయన అసామాన్య జీవితాన్ని మరోసారి గుర్తు చేసేలా రూపొందించిన ఈ సినిమా కోట్లాది మంది ప్రేక్షకుల చేత చప్పట్లు కొట్టిస్తుందని బలంగా నమ్ముతున్నారు మేకర్స్.

## 'లైఫ్' షూటింగ్ షెడ్యూల్ పూర్తి

కుంభమేళా ఫేమ్ మోనాలిసా కథానాయికగా నటిస్తున్న చిత్రం లైఫ్. సాయిచరణ్ హీరోగా వెంగమాంబ క్రియేషనర్స్ బేనర్ పై రూపొందుతున్న ఈ సినిమాకి శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్నారు. అంజన్న నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ చిత్రం మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకుంది. త్వరలోనే రెండో షెడ్యూల్ ప్రారంభించనున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సయాజీ షిండే, సీనియర్ నటుడు సురేష్, ఆమని, తులసి, రచ్చ రవి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మురలీ మోహన్ రెడ్డి డీవోపీగా పని చేస్తున్నారు. సుకుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. బేబీ సురేష్ ఆర్ట్ డైరెక్టర్.



## 20 కోట్ల భారీ బడ్జెట్‌తో క్లైమాక్స్ నాగబంధం సీక్వెన్స్

యంగ్ హీరో విరాట్ కర్ణ, అభిషేక్ నామా దర్శకత్వం దర్శకత్వంలో కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్న పాన్-ఇండియా ఎపిక్ మైథలాజికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ నాగబంధంతో అలరించబోతున్నారు. నాగబంధం డివైన్, యాక్షన్, అద్భుతమైన విజువల్ ఫీస్ట్ తో ఒక మ్యసీవ్ సినిమాటిక్ వండర్‌గా రూపొందుతోంది. ప్రస్తుతం టీం నానక్‌రామగూడలోని రామానాయుడు స్టూడియోలో గూస్‌బంప్స్ పుట్టించే క్లైమాక్స్ సీక్వెన్స్ చిత్రీకరిస్తోంది. ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ అనుభూతిని అందించేందుకు మేకర్స్ భారీగా ఖర్చు చేస్తున్నారు. కేవలం క్లైమాక్స్ కోసమే 20 కోట్లు ఖర్చు చేస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ఇప్పటివరకు నిర్మించిన అత్యంత ఖరీదైన క్లైమాక్స్ సీక్వెన్స్‌లలో ఒకటిగా నిలుస్తోంది. ఓ మహాద్వారం చుట్టూ రూపుదిద్దుకున్న ఈ క్లైమాక్స్ సెట్ కథలోని భావోద్వేగం, డ్రామా విజువల్ గా అద్భుతంగా చూపించేలా డిజైన్ చేశారు. ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ తన బృందంతో కలిసి సెట్లోని ప్రతి అంశాన్ని అత్యున్నత ప్రమాణాలతో నిర్మించి, కథనం స్థాయిని మరింతగా పెంచేలా కేర్ తీసుకున్నారు. అద్భుతమైన యాక్షన్‌కు ప్రసిద్ధిగాంచిన థాయ్ స్టంట్ మాస్టర్ కేచా ఖాంఫాక్‌డీని టీం ప్రత్యేకంగా ఎంపిక చేశారు. ఆయన బెర్త్ టేకింగ్ యాక్షన్ కొరియోగ్రఫీతో సీక్వెన్స్ ని గ్రాండ్ గా తీర్చిదిద్దుతున్నారు. ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేసే స్టంట్స్, యాక్షన్ సన్నివేశాలతో ఈ సీక్వెన్ అద్భుతంగా, విజువల్‌గా మైండ్ బ్లోయింగ్ గా వుండబోతోంది. నాగబంధంలో నభా నటేష్ , ఐశ్వర్య మీనన్ కథానాయికలుగా నటిస్తున్నారు, జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ,బి.ఎస్. అవినాష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## 'ఓ..! సుకుమారి' ఆకట్టుకునే టైటిల్ పోస్టర్



యంగ్ హీరో తిరువీర్, ట్యాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తమ తమ చిత్రాలు 'ప్రీ వెడ్డింగ్ షో', 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ విజయాలు అందుకున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరూ కలిసి ఓ హెూల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చేస్తున్నారు. నూతన దర్శకుడు భరత్ దర్శన్ దర్శకత్వంలో గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మహేశ్వర రెడ్డి మూలి నిర్మిస్తున్నారు. విమర్శకుల ప్రశంసలు పొందిన తొలి సినిమా 'శివం భజే' తర్వాత ఈ బ్యానర్ లో రూపొందుతన్న చిత్రమిది. మేకర్స్ ఈ చిత్రం టైటిల్ 'ఓ.! సుకుమారి'ని రివిల్ చేశారు. ఆకట్టుకునే పోస్టర్‌ను మేకర్స్ ఆవిష్కరించారు. ఇందులో నీలిరంగు హృదయ చిహ్నాన్ని ఒక అద్భుతమైన నారింజ రంగు మెరుపుతో డివైడ్ చేశారు. గ్రామ ప్రజలు పరిగెడుతూ కనిపంచడం కథలోని ఊహించని మలుపులను సూచిస్తుంది. ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం సినిమాకి పని చేస్తోంది. రజాకార్, పోలిమేర చిత్రాలకు సినిమాటోగ్రఫీ చేసిన సి.హెచ్. కుషేందర్ ఈ చిత్రానికి కెమెరామ్యాన్. ఎం.ఎం. కీరవాణి శిష్యుడు భరత్ మంచిరాజు సంగీతం సమకూరుస్తారు. బలగం ఫేం తిరుమల ఎం. తిరుపతి ఆర్ట్ డైరెక్టర్, క చిత్రానికి ఎడిటింగ్ చేసిన శ్రీ వరప్రసాద్ ఎడిటర్. స్వయంభు చిత్రానికి పని చేస్తున్న అను రెడ్డి అక్కటి ఈ చిత్రానికి కాస్ట్యూమ్ డిజైనర్. పాపులర్ లిరిక్ రైటర్ పూర్ణచారి ఈ చిత్రంలోని పాటలు రాస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.



## అందం,అభినయంతో ఆకట్టుకుంటున్న నటి పోతన హేమ

రంగుల ప్రపంచంలోకి దూసుకొచ్చింది ఓ తార.. ఆటంకాలు, అడ్డంకులు దాటుకుని ఆత్మవిశ్వాసంతో సినీ ప్రయాణం చేస్తోంది యువనటి హేమ పోతన. అందం-అభినయంతో సినీ రంగంలో బంగారు భవిష్యత్‌ను నిర్మించుకుంటోంది. చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయినా, దుఃఖాన్ని బలంగా మార్చుకుని జీవితాన్ని స్వయంగా తీర్చిదిద్దుకుంటోంది. విజయవాడకు చెందిన హేమ చిన్నప్పటి నుంచే జిజ్ఞాస, ధైర్యం అనే రెండు విలువలను ఒడిసిపట్టుకుని పెరిగింది. తల్లిదండ్రులు లేని లోటు ఉన్నప్పటికీ, బాధకు లోనవకుండా, "నా జీవితాన్ని నేను నిర్మించుకుంటాను" అనే స్పష్టమైన సంకల్పంతో హైదరాబాదులో అడుగుపెట్టింది. ఆ ధైర్యమే 2013లో ఆమెను మిస్ హైదరాబాద్ కిరీటం దక్కేలా చేసింది. అక్కడి నుంచి ఆమె ప్రయాణం కొత్త మలుపు తీసుకుంది. సినిమాలపై మక్కువతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన హేమ, 100% లవ్, చలాకీ, కాఫీబార్, రాజ్.. తదితర సినిమాల్లో నటించి తన నటన ప్రతిభను చూపించింది. ఒక రోజు జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఆమె జీవితాన్ని పూర్తిగా కుదిపేసింది. డాక్టర్లు కూడా చేతులెత్తేసేంత తీవ్ర పరిస్థితి. కానీ ఆమె మాత్రం ఓడిపోలేదు. మళ్లీ నిలబడింది. ఆ ప్రమాదం ఆమెను ఆపలేదు - మరింత శక్తివంతురాలిని చేసింది. తాజాగా హేమ 'మదం' అనే గ్రామీణ నేపథ్య చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తోంది. కథలో భావోద్వేగం, నటనకు విపరీతమైన స్కోప్ ఉన్న ఈ సినిమాతో తన ప్రతిభను మరొక మెట్టుకు తీసుకెళ్లాలని ఆమె లక్ష్యం. సినీ ఇండస్ట్రీలో గాడ్‌ఫాదర్ లేకపోయినా, తన ఆత్మవిశ్వాసం, పట్టుదల, కష్టపడే స్వభావం ఆమెను ఇండస్ట్రీలో వరుస అవకాశాలు దక్కించుకునేలా చేశాయి.

## 'ద్రౌపది 2' నుంచి 'నెలరాజె..' అనే మెలోడీ



నేతాజి ప్రొడక్షన్స్, జిఎం ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ల మీద రిచర్డ్ రిషి హీరోగా సోల చక్రవర్తి నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ద్రౌపది 2'. ఈ మూవీని మోహన్. జి తెర కెక్కిస్తున్నారు.ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవే గంగా జరుగుతోంది. త్వర లోనే అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. ద్రౌపది పాత్రలోని రక్షణ చంద్రచూడన్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ రీసెంట్‌గానే విడుదల చేయగా సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి 'నెలరాజె..' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు. అమ్మాయి కాబోయే వరుడి మనసులో ఊహించుకుంటూ పాడే పాట అది. జిబ్రాన్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ సినిమాలోని ఈ సాంగ్‌ను సామ్రాట్ రాయగా పద్మలత పాడారు. ఈ మెలోడీ ట్యూన్, లిరిక్స్ అన్నీ హృదయానికి హత్తుకునేలా ఉన్నాయి. యాక్షన్ సంతోష్ స్టంట్స్ కంపోజ్ చేస్తోన్న ఈ సినిమాకు పిలిప్ ఆర్.సుం దర్ కెమెరామెన్‌గా, దేవరాజ్ ఎస్ ఎడిటర్‌గా, ఎస్ కే ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.

## స్పిరిట్ హీరోయిన్ ఎనర్జీ బూస్టర్ ఇదే...

బాలీవుడ్‌లోనే కాకుండా ప్రస్తుతం అన్ని సినిమా ఇండస్ట్రీలో కూడా తృప్తి డిమ్రి గురించి ప్రముఖంగా వినిపిస్తోంది. రణబీర్ కపూర్ హీరోగా నటించిన యానిమల్ సినిమాలు ఈమె పోషించిన పాత్ర చిన్నదే అయినప్పటికీ చాలా పెద్ద ఇంపాక్ట్ క్రియేట్ చేసింది అనే విషయం అందరికీ తెలిసిందే. యానిమల్ సినిమా తర్వాత తృప్తి డిమ్రి ఏకంగా 10 సినిమాలను చేసింది. అందులో ఎక్కువ శాతం గ్లామర్ రోల్స్ ఉన్న విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆమె క్రేజీ ఎప్పటికప్పుడు పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం ఈమె ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి గంగా దర్శకత్వంలో రూపొందుతున్న స్పిరిట్ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే స్పిరిట్ సినిమా షూటింగ్ కార్యక్రమాలు లాంచనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరై సినిమాను ప్రారంభించారు. గత సంవత్సర కాలంగా ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా ప్రారంభం కావడంతో తృప్తి డిమ్రి కూడా సంతోషం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో తృప్తి డిమ్రి... వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉండే తృప్తి డిమ్రి మరోవైపు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్గా అభి మానులతో టచ్‌లో ఉంటుంది. ఎప్పటికప్పుడు తన అందమైన ఫోటో లను షేర్ చేయడం మాత్రమే కాకుండా తన రొటీన్ లైఫ్ ఫోటోలను వీడియోలను అభిమానులతో పంచుకోవడం మనం చూస్తూ ఉంటాం.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.